
ఆంధ్రజ్యోతి



ANDHRAJYOTHY

కర్నూలు

జిల్లా వార్తలు

మంగళవారం 3 జూన్ 2025


అయోమయం!

పంచాయతీ కార్యదర్శులను పోటీ పరీక్షల ద్వారా నియమించే ప్రక్రియ 2014 నుంచి ప్రారంభమైంది. అంతకుముందు కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్, కారుణ్య నియామకాల ద్వారా మాత్రమే పంచాయతీ కార్యదర్శులను తీసుకున్నారు. 2019, 2020 పోటీ పరీక్షల ద్వారా వచ్చిన పంచాయతీ కార్యదర్శులకు ర్యాంకులు ఉన్నాయి. ఉమ్మడి జిల్లాలో పంచాయతీ కార్యదర్శులు ప్రస్తుతం అయోమయంలో పడ్డారు. అటు పదోన్నతులు లభించక, ఇటు బదిలీల పర్వం ఆరంభం కావడంతో దిక్కుతోచని స్థితి నెలకొంది. పునర్వ్యవస్థీకరణలో భాగంగా గ్రామ పంచాయతీ ఆదాయం, జనాభాను ఆధారంగా చేసుకుని స్పెషల్ గ్రేడ్‌తో పాటు మూడు గ్రేడ్లుగా పంచాయతీ కార్యదర్శులను విభజించనున్నారు. ఈ ప్రక్రియ కూడా తుది దశలో ఉంది. దీంతో పంచాయతీరాజ్ శాఖలో బదిలీలు ఉంటా యా..? ఉండ వా..? అనే మీమాంస తలెత్తింది. బదిలీ, పదోన్నతి సందర్భంగా కౌన్సెలింగ్ నిర్వహించి గ్రామ పంచాయతీలను కేటాయించాలని డిమాండ్ చేస్తున్నారు.



జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయం

- పంచాయతీ కార్యదర్శులకు అందని పదోన్నతులు
- ప్రారంభమైన బదిలీల పర్వం
- తుది సీనియార్టీ జాబితా రూపకల్పనలో జాప్యం
- ఒకే నెలలో రెండు మార్లు బదిలీలు
- కౌన్సెలింగ్ నిర్వహించాలని డిమాండ్
- కలెక్టర్‌కు పదోన్నతుల దస్త్రం



కర్నూలు కలెక్టరేట్, జూన్ 2 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి జిల్లాలో పంచాయతీ కార్యదర్శులు అయోమయ పరిస్థితుల్లో పడ్డారు. అటు పదోన్నతులు లభించక, ఇటు బదిలీల పర్వం ఆరంభం కావడంతో దిక్కుతోచని స్థితి నెలకొంది. ఇప్పుడు ఒకసారి బదిలీ కావాల్సి ఉంది. ఈనెలలో పదోన్నతి లభిస్తే బదిలీ కావాల్సి ఉంటుంది. గత నెలలో పదోన్నతులు లభించి ఉంటే పదోన్నతితో పాటు స్థానభ్రంశానికి సిద్ధంగా ఉండేవారు. కానీ ఇప్పుడు బదిలీల పర్వం ఆరంభం కావడంతో అత్యధిక పంచాయతీ కార్యదర్శులు ఐదేళ్ల కాల పరిమితి పూర్తి చేసుకోవడంతో మరో చోటికి తప్పనిసరి బదిలీ కావాల్సి ఉంది.

పదోన్నతుల ప్రక్రియ మూడునెలలుగా..

పంచాయతీ రాజ్ కమిషనర్ ఆదేశాల మేరకు అప్పటి వరకు ఖాళీగాఉన్న స్థానాలకు ఫిబ్రవరిలోనే పదోన్నతులు ఇచ్చి ఉంటే ఈపరిస్థితి ఉత్పన్నమయ్యేది కాదు. గ్రేడ్-3 నుంచి 6 వరకు పదోన్నతులను జిల్లా గ్రామ పంచాయతీ అధికారి కార్యాలయం ఇవ్వాల్సి ఉంది. పదోన్నతుల ప్రక్రియ కసరత్తు మూడు నెలలుగా ధారావాహికగా కొనసాగుతూనే ఉంది. మరో వైపు ఉమ్మడి కర్నూలు జిల్లాలోని గ్రామ రెవెన్యూ అధికారులు పదోన్నతులు పొంది మూడు నెలలు కావస్తోంది. ఫిబ్రవరి దాకా ఉన్న ఖాళీలతో పదోన్నతులను భర్తీచేయాలని పీఆర్ కమిషనర్ ఆదేశించారు. అంతకు మించి ఖాళీలు లభిస్తే మరో దస్త్రం రూపొందించి ఖాళీలను భర్తీ చేసుకోవచ్చని స్పష్టత ఇచ్చారు. అయినప్పటికీ తుది సీనియార్టీ జాబితా రూపకల్పనలో జాప్యం కారణంగా ఒకే నెలలో రెండు మార్లు బదిలీ పొందే ఒక వింత పరిస్థితి ఎదురైంది.

మూడు గ్రేడ్లుగా పంచాయతీ కార్యదర్శుల విభజన

పునర్వ్యవస్థీకరణలో భాగంగా గ్రామ పంచాయతీ ఆదాయం, జనాభాను ఆధారంగా చేసుకుని స్పెషల్ గ్రేడ్‌తో పాటు మూడు గ్రేడ్లుగా పంచాయతీ కార్యదర్శులను విభజించనున్నారు. ఈ ప్రక్రియ కూడా తుది దశలో ఉంది. దీంతో పంచాయతీరాజ్ శాఖలో బదిలీలు ఉంటాయా..? ఉండవా..? అనే మీమాంస తలెత్తింది. ఇక పంచాయతీ కార్యదర్శి గ్రేడ్-6 కొలువు పూర్తిగా సాంకేతికపరమైంది. కార్యాలయ కేంద్రీకృతమైనది. వీరికి పదోన్నతి కల్పిస్తే వారు ప్రస్తుతం చేస్తున్న పనిని సచివాలయంలో ఎవరికి కేటాయించాలనే ప్రశ్న కూడా ఎదురవుతోంది.

త్వరలో పదోన్నతులు భర్తీ చేస్తాం

ప్రభుత్వ ఆదేశానుసారం జిల్లాలో అర్హత కలిగిన పంచాయతీ కార్యదర్శులకు పదోన్నతులు కల్పించాం. పదోన్నతుల దస్త్రం కలెక్టర్‌కు పంపించాం. కలెక్టర్ నుంచి అనుమతి రాగానే పదోన్నతుల ప్రక్రియ ప్రారంభిస్తాం. జిల్లాలో దాదాపు 130 మంది పంచాయతీ కార్యదర్శులకు పదోన్నతులు లభించనుంది. ఒక వారం లోపు పదోన్నతులు పూర్తి చేస్తాం.

- భాస్కర్, డీపీవో, కర్నూలు

పోటీ పరీక్షల ద్వారా..

పంచాయతీ కార్యదర్శులను పోటీపరీక్షల ద్వారా నిర్వహించే ప్రక్రియ 2014 నుంచి ప్రారంభమైంది. అంతకుముందు కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్, కారుణ్య నియామకాల ద్వారా మాత్రమే పంచాయతీ కార్యదర్శులను తీసుకున్నారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉన్న మిగులు సిబ్బందిని కూడా ఇందులో కలుపుకున్నారు. దీంతో 2019, 2020 పోటీ పరీక్షల ద్వారా వచ్చిన పంచాయతీ కార్యదర్శులకు ర్యాంకులున్నాయి. వారు తమను బదిలీ, పదోన్నతి సందర్భంగా కౌన్సెలింగ్ నిర్వహించి గ్రామ పంచాయతీలను కేటాయించాలని డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికే కృష్ణా, శ్రీకాకుళం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, చిత్తూరు, అనంతపురం జిల్లాలో గ్రేడ్-5, 6 పంచాయతీ కార్యదర్శులకు కౌన్సెలింగ్ ద్వారా పదోన్నతులు కల్పించారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో పదోన్నతుల ప్రక్రియను కౌన్సెలింగ్ ద్వారా పూర్తిచేయాలని పంచాయతీ కార్యదర్శులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

ఆలిండియా స్థాయిలో

సత్తా చాటారు..!

జేఈఈ ఫలితాల్లో జిల్లా వాసులకు మెరుగైన ర్యాంకులు

పత్తికొండ/ కర్నూలు ఎడ్యుకేషన్, జూన్ 2 (ఆంధ్రజ్యోతి): జేఈఈ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో కర్నూలు జిల్లా విద్యార్థులు సత్తా చాటారు. దేశవ్యాప్తంగా విడుదలైన ఫలితాల్లో మెరుగైన ర్యాంకులు సాధించారు. పత్తికొండకు చెందిన ఇద్దరు విద్యార్థులు జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో ప్రతిభ కనబరిచారు. పత్తికొండకు చెందిన రమేశ్, కళ్యాణి కుమారుడు కప్పట్రాళ్ల చెన్నకేశవ 199వ ర్యాంకు సాధించాడు. అలాగే రంగారెడ్డి, మాధవీలత కుమారుడు అభిరామ్‌రెడ్డి 860వ ర్యాంకు సాధించాడు.



తల్లిదండ్రులతో చెన్నకేశవ



తల్లిదండ్రులతో అభిరామ్ రెడ్డి

చెన్నకేశవ హైదరాబాదు శ్రీచైతన్యతో ఇంటర్ పూర్తిచేసుకొని అక్కడే మెయిన్స్ పరీక్షలు రాశాడు. అలాగే అభిరామ్‌రెడ్డి హైదరాబాదు నారాయణ కళాశాలలో ఇంటర్ పూర్తిచేసి అక్కడ నుంచే మెయిన్స్ పరీక్షలు రాశాడు. ఈ సందర్భంగా చెన్నకేశవ మాట్లాడుతూ తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ప్రోత్సాహంతోనే ఉత్తమ ర్యాంకు సాధించానన్నారు. మరో విద్యార్థి అభిరామ్ రెడ్డి మాట్లాడుతూ అహర్నిశలు కష్టపడి చదివి, ఉపాధ్యాయుల సూచనలు, తల్లిదండ్రుల ప్రేరణతో ఆలిండియా స్థాయిలో 860వ ర్యాంకు సాధించానని తెలిపారు. బీటెక్‌లో ఉన్నత ఫలితాలు సాధించి మంచి కంపెనీలో ఉద్యోగం సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు.



కే. జీవన్ కుమార్



టి.మిధున్ సాయి కుమార్

అదేవిధంగా కర్నూలు నగరం వెంకటరమణ కాలనీకి చెందిన కె.జీవన్ కుమార్‌కు ఆలిండియా స్థాయిలో 889వ ర్యాంకు, టి. మిధున్ సాయి కుమార్‌కు 6015వ ర్యాంకు వచ్చాయి. ఎస్టీ కేటగిరిలో వినుకొండ నవదీప్ 646వ ర్యాంకు సాధించి అగ్రభాగంలో నిలిచారు. ఈ సందర్భంగా టి.మిధున్‌సాయి కుమార్ మాట్లాడుతూ ప్రముఖ జాతీయ విద్యాసంస్థలైన ఐఐటీ, ఎన్ఐటీలో బీటెక్ కోర్సులో సీఎస్ఈ సైన్స్ కంప్యూటర్ ఇంజనీరింగ్ చేయాలన్నదే తన లక్ష్యం అన్నారు.

పేదింట్లో మెరిసిన ముత్యం నవదీప్



నవదీప్

సాధారణ కుటుంబంలో పుట్టిన నవదీప్ జేఈఈ-మెయిన్స్‌లో అసాధారణ ఫలితాలు సాధించాడు. కర్నూలు జిల్లా చిన్నటేకూరు ఐఐటీ మెడికల్ అకాడమిలో ఇంటర్ ఎంపీసీ గ్రూపులో పూర్తి చేశాడు. ఇంటర్ ఫలితాల్లో 938 మార్కులు సాధించాడు. జేఈఈ-మెయిన్స్ ఫరీక్ష ఫలితాల్లో 79.89 పర్సంటేజీతో జేఈఈ-అడ్వాన్స్‌డ్‌కు అర్హత సాధించాడు. జేఈఈ అడ్వాన్స్‌డ్ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో ఎస్టీ కేటగిరిలో ఆలిండియా స్థాయిలో 646వ ర్యాంకు సాధించాడు. ఐఐటీ-బాంబే, మద్రాసుల్లో ఎన్‌సీఈ బీటెక్ బ్రాంచులో చేరాలన్నదే తన కోరిక అన్నాడు. నవదీప్ సొంత గ్రామం కృష్ణా జిల్లా, నందిగామ, పామూరు హై స్కూల్ వరకు చదివి పదో తరగతిలో 531 మార్కులు సాధించాడు. చిన్నటేకూరు ఐఐటీ మెడికల్ అకాడమిలో ఇంటర్ ఎంపీసీలో చదివి 938 మార్కులు సాధించాడు. అతని తల్లి ఓ ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేస్తున్నారు. తండ్రి చిన్నప్పుడే చనిపోయారు.

చిన్నటేకూరు ఐఐటీ మెడికల్ అకాడమీ జేఈఈ-అడ్వాన్స్‌డ్‌లో విజయ దుందుభి

కర్నూలు ఎడ్యుకేషన్, జూన్ 2 (ఆంధ్రజ్యోతి): చిన్నటేకూరు డా. బీఆర్ అంబేడ్కర్ ఐఐటీ-మెడికల్ అకాడమీ విద్యార్థులు సోమవారం విడుదలైన జేఈఈ- ప్రవేశ పరీక్ష ఫలితాల్లో విజయ దుందుభి మోగించారు. డా.బీఆర్ అంబేడ్కర్ ఐఐటీ మెడికల్ అకాడమిలో మొత్తం జేఈఈ-అడ్వాన్స్‌డ్‌కు 46 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా, 31 మంది అర్హత సాధించారు. 11 మంది విద్యార్థులు టాప్ ఐఐటీలో ప్రవేశం పొందే ర్యాంకులు సాధించారని జిల్లా కోఆర్డినేటర్ డా.ఐ. శ్రీదేవి తెలిపారు. ఈ విజయాలు గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులు కూడా కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా ఫలితాలు సాధించారని చెప్పడానికి ఈ ఫలితాలే నిదర్శనమన్నారు. జేఈఈ-అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధనకు కృషి చేసిన డైరెక్టర్ డా.బి. ఉమామహేశ్వరప్పను, అందుకు కృషి చేసిన విద్యార్థులను, అధ్యాపక బృందాన్ని డా.ఐ. శ్రీదేవి అభినందించారు.

అర్జీదారులు సంతృప్తి పొందేలా చూడండి

- కలెక్టర్ పి.రంజిత్ బాషా



ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్ రంజిత్ బాషా

కర్నూలు కలెక్టరేట్, జూన్ 2(ఆంధ్రజ్యోతి): అర్జీదారులు సంతృప్తి పొందేలా సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ ప్రజల నుంచి వినతులు స్వీకరించా రు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు. లాగిన్‌లో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు చూడాలని చెప్పినప్పటికీ కూడా అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని, చూడకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. మండల ప్రత్యేకాధికారులు రెండునెలల్లో మండలంలోని అన్ని గ్రామాల్లో పర్యటించాలని కలెక్టర్ ఆదేశించారు. జేసీ నవ్య మాట్లాడుతూ యోగాంధ్రలో భాగంగా మాస్టర్ ట్రైనర్‌లు మండలాల్లో ట్రైనింగ్ ఇచ్చినవారిని వారి లాగిన్‌లో మ్యాపింగ్ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. డీఆర్వో సి.వెంకటనారాయణమ్మ, హౌసింగ్ పీడీ చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

తుంగభద్రకు వరద

- ఎగువన కురుస్తున్న భారీ వర్షాలు
- జలాశయంలో పెరుగుతున్న నీటిమట్టం



18 టీఎంసీలకు చేరుకున్న తుంగభద్ర జలాశయం

హలహర్వి, జూన్ 2(ఆంధ్రజ్యోతి): తుంగభద్ర జలాశయానికి వరద పోటెత్తింది. ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు 20 వేల క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుంది. జలాశయంలో నీటిమట్టం రోజురోజుకు పెరిగిపోతుంది. కర్నూలు జిల్లాకు 1.5లక్షల ఎకరాలకు సాగునీరు, 110గ్రామాలకు తాగునీరు అందించే ఈజలాశయానికి ఊహించని రీతిలో ప్రారంభ దశలోనే వరద పోటెత్తడంతో రైతన్నలు ఓ వైపు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు ఆందోళన చెందుతున్నారు. గత యేడాది వరద ఉధృతికి 19వ గేటు కొట్టుకుపోవడంతో ఆయకట్టు రైతుల్లో అలజడి చెలరేగింది. జలాశయంకు సం బంధించిన 33 గేట్లు వెంటనే మార్చు చేయాలని, జలవనరుల కమిటీ నిపుణులు కన్న య్యానాయుడు తేల్చి చెప్పారు. తుంగభద్ర బోర్డు అధికారుల నివేదిక ఆధారంగా రూ.180కోట్లకు టెండర్లను పిలిచారు. టెండర్లు దక్కించుకునే విషయంలో గుజరాత్, తమిళనాడు రాష్ట్రాలకు చెందిన సంస్థలు పోటీపడ్డాయి. కానీ ప్రారంభ దశలోనే వరద పోటెత్తింది. దీంతో ఈయేడాది ఒక పంటకు సాగునీరు ఇస్తారా.. లేదంటే రెండు పం టలకు సాగునీరు ఇస్తారనేది బోర్డు అధికారులు తేల్చాల్సి ఉంది. ఒకవేళ లక్ష క్యూసెక్కులు వరద వస్తే పరిస్థితి ఏంటనేది అధికారులు సైతం కాస్త ఆందోళన ఉంది. ఈనేపథ్యంలో కేంద్ర, రాష్ట్రాల అధికారుల సమన్వయంతో ఉన్నతాధికారుల సమక్షంలో త్వరలోనే తుంగభద్ర జలాశయం నీటి విడుదలపై స్పష్టత రానుందని బోర్డు అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం తుంగభద్ర జలాశయం పూర్తిస్థాయి నీటి నిల్వ 18 టీఎంసీలకు చేరింది. వరద ఇన్‌ఫ్లో 20053 క్యూసెక్కులు నీరు వచ్చి చేరుతుంది. ఔట్ ఫ్లో 236 క్యూసెక్కులు కొనసాగుతోంది. త్వరలోనే తుంగభద్ర జలాశయం బోర్డు అధికా రులు సాగునీటిపై స్పష్టత ఇవ్వాలని జిల్లా ఆయకట్టు రైతులు కోరుతున్నారు.



సబ్సిడీలు కాదు.. గిట్టుబాటు ధర కావాలి

- సంప్రదాయాల వెనుక శాస్త్రీయత
- పద్మశ్రీ గరికపాటి నరసింహారావు

6లో

కర్నూలులో ఒకరికి కొవిడ్

- రోగిని జీజీహెచ్ కొవిడ్ వార్డుకు తరలింపు



క్యూఆర్ కోడ్‌తో బిల్లుల చెల్లింపు

వైసీపీ ఐదేళ్ల పాలనలో అవినీతిపరులు రెచ్చిపోయారు. ప్రభుత్వం కార్యాలయాల్లో అయితే పైసలివ్వనిదే పైళ్లు కదలని పరిస్థితులు ఉండేవి. ఏసీబీ అధికారులకు సైతం బెదరని పరిస్థితుల్లో లంచావతారులు ఉన్నారంటే అప్పటి పరిస్థితులు ఎలాగున్నాయో అర్థం చేసుకోవచ్చు. ఏసీబీ చేపడుతున్న అరకొర దాడులు వారి మార్పు తీసుకురావడం లేదు.ఆయా శాఖల్లో పనిచేసే కొందరు అధికారులు, సిబ్బంది విచ్చలవిడిగా దోచుకుంటున్నారు. ఆదాయానికి మించి ఆస్తులు కూడబెడుతున్నారనే విమర్శలున్నాయి. అవినీతిలో మునిగితేలుతున్న అధికారులు చట్టానికి చిక్కకుండా వివిధ రూపా(కొత్తవిధానాల)ల్లో లంచాలు పొందుతున్నారు. ఏసీబీ అధికారులు తమ దృష్టికి వచ్చినా ఫిర్యాదులపైనే స్పందిస్తారనే ప్రచారం ఉంది. బాధితులు వెళ్లి వారిని సంప్రదిస్తేనే వస్తారని.. లేకుంటే ఉదాసీనంగా వ్యవహరించి గాలికి వదిలేస్తారనే అభిప్రాయం లేకపోలేదు.



ఉద్యోగుల్లో అవినీతీ చెదలు

- ఏసీబీకి జంకని అక్రమార్కులు
- ప్రభుత్వ కార్యాలయాల్లో రాజ్యమేల్లుతున్న అవినీతి
- పైసలివ్వనిదే కదలని పైళ్లు
- బాధితుల నుంచి ముక్కుపిండి వసూళ్లు..
- అరకొర దాడులతో అడ్డుకట్టపడేనా?
- తాజా దాడులతో ఉద్యోగుల్లో అలజడి
- కొత్త విధానాలతో రెచ్చిపోతున్న అవినీతిపరులు



నంద్యాలలో వివరాలను వెల్లడిస్తున్న ఏసీబీ అధికారులు (ఫైల్)

నంద్యాల, జూన్ 2(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి జిల్లాలోని కొందరు ప్రభుత్వ ఉద్యోగులు లంచావతారులు ఏసీబీకి కూడా జంకని(బెదరని) పరిస్థితులు నెలకొన్నాయి. కర్నూలు, నంద్యాల జిల్లాలోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి రాజ్యమేలుతోంది. ఎక్కడిక్కడ ఆయా శాఖల్లో కొందరు అధికారులు అందిన కాటికి దోచుకోవడమే లక్ష్యంగా పనిచేస్తున్నారు. బాధితులు పలువిధాలుగా నష్టపోతున్నారు. ఏపనికోసం వచ్చినా.. పైసలివ్వందే పైలు కదలడంలేదు. బాధితుల నుంచి ముక్కుపిండి డబ్బులు వసూలు చేస్తున్నారు. చివరికి ఏసీబీ(అవినీతి నిరోధకశాఖ) దాడులు చేస్తున్నా.. అవినీతి అధికారుల్లో ఏమాత్రం మార్పు రావడం లేదు. వైసీపీ ఐదేళ్ల పాలనలో అయితే మరీ దారుణం. ఏసీబీ అధికారులు అరకొర దాడులతో మమ అనిపించారు. ఇదే అదునుగా భావించి సదరు అవినీతి అక్రమార్కులు మరింత బరితెగించారు. మొత్తంగా ఏసీబీ అరకొర దాడుల పరిస్థితికి భిన్నంగా మారుతున్నాయి.

- మే నెల 16వ తేదిన నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ ఏడీఈగా పనిచేస్తున్న రవికాంత్‌చౌదరి తరపున ఔట్ సోర్సింగ్ ఉద్యోగి ప్రతాప్ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ కోసం రైతు నుంచి రూ.30వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. సదరు ఏడీఈతో పాటు ఔసోర్సింగ్ ఉద్యోగిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. రవికాంత్‌చౌదరి నుంచి విలువైన పత్రాలు, ఎల్ఐసీ బాండ్లు, ఎఫ్‌డీలతో పాటు రూ. 2.85కోట్లు విలువ చేసే 41రకాలు బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు.
- కర్నూలులో మున్సిపల్ సీనియర్ ఇంజనీర్ సురేంద్రబాబు 2022 జూన్ 31న నగరంలోని క్రిష్ణానగర్ ఫ్లైఓవర్ కింద ఓ కాంట్రాక్టర్ నుంచి రూ.15లక్షలు లంచం తీసుకుంటూ అప్పటి ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. 'అమృత్'కి చెందిన ఫైనల్ బిల్లు విషయంలో సదరు అధికారి లంచం తీసుకున్నట్లు తెలిసింది.
- కర్నూలు జిల్లా వెల్దుర్తి పోలీసుస్టేషన్‌లో పనిచేస్తున్న ఏఎస్ఐ ఖాదర్‌వలి 2022లో మే22న ఓ కేసులోని నిందితుడిని రిమాండ్‌కు తరలించకుండా ఉండేందుకు సదరు నిందితుడి నుంచి రూ.40వేలు తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డారు. అప్పటి సీఐ సదరు నగదు తీసుకోమని చెబితే తీసుకున్నట్లు ఆఏఎస్ఐ ఏసీబీ అధికారులకు వివరించారు. సదరు సీఐ, ఏఎస్ఐపై కేసు నమోదుచేసి ఇద్దరిని సస్పెండ్ చేశారు.
- నంద్యాల మైన్స్ అండ్ జియాలజీ శాఖలో అసిస్టెంట్ జియాలజిస్ట్‌గా పనిచేస్తున్న వెంకటేశ్వరరావుపై ఆదాయానికి మించిన ఆస్తుల నేపథ్యంలో 2023లో సదరు ఉద్యోగి ఇంటిలో ఏసీబీ అధికారులు ఆకస్మిక దాడులు చేశారు. రూ.50 కోట్లకు పైగా విలువైన ఆస్తులు ఉన్నట్లు గుర్తించారు.
- నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గం మిడుతూరు మండలంలోని జలకనూరు గ్రామానికి చెందిన వీఆర్వో వెంకట రమణారెడ్డి 2023లో ఓరైతుకు చెందిన భూమిని ఆన్‌లైన్ చేయడానికి రూ.30 వేలు డిమాండ్ చేశారు.

మిగతా 6లో...

పాణ్యం, జూన్ 2 (ఆంధ్రజ్యోతి) : సామాన్యుడికి అందుబాటులో ఉంటూ అతి సామాన్య ధరకు లభించే ఏకైక వాహనం సైకిల్. నేడు ప్రతి ఇంట్లో సైకిల్ కనిపిస్తుంది. పర్యావరణ హితంగా, ఆరోగ్యానికి మేలు చేసే, సరళమైన రవాణా సాధనం సైకిల్. నిజానికి 20 ఏళ్ల క్రితం వరకూ ఇళ్లలో సైకిల్ ఉంటే గొప్ప. అప్పట్లో బైక్‌లు, కార్లు తక్కువే. విద్యార్థులు, ఉద్యోగుల్లో చాలా మంది సైకిళ్లపైనే వెళ్లేవారు. రోడ్లపై సైకిళ్లతోనే ఒకరినొకరు పోటీ పడేవాళ్లు. ఒక్కమాటలో చెప్పాలంటే ఆ రోజులు భలే మంచి రోజులు. కాలక్రమేణా సైకిళ్ల వినియోగం తగ్గింది. కాలుష్యం బాగా పెరిగిపోయింది. ఈ రోజుల్లో సైకిల్ అంటే వ్యాయామం కోసం, బరువు తగ్గడం కోసమే చాలా మంది వాడుతున్నారు. కానీ ఎన్ని రకాల వాహనాలు వచ్చినా సైకిల్ క్రేజ్ సైకిల్‌దే. ఇప్పటికీ జన సామాన్యానికి సైకిలే ఆధారం. అంతటి గొప్ప సైకిల్‌కు ఓ గుర్తింపు ఉండాలనే ఉద్దేశంతో 2018లో ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ జూన్ 3వతేదీని ప్రపంచ సైకిల్ దినోత్సవంగా ప్రకటించింది. ఈ సందర్భంగా ఈ ప్రత్యేక కథనం..



సై.. సై.. సైకిల్!!

- సామాన్యుడి 'ఆరోగ్య వాహనం'
- నేడు ప్రపంచ సైకిల్ డే





ఎన్నికల గుర్తుగా సైకిల్:

సైకిల్ బొమ్మను ఎన్నికల గుర్తుగా భారత దేశంలో ఎన్నికల సంఘం వాడుతోంది. ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం, ఉత్తరప్రదేశ్‌లో సమాజ్‌వాది పార్టీలకు గుర్తు సైకిల్ కావడం విశేషం.

మానవ జీవితంలో సైకిల్:

మానవ జీవితంలో సైకిల్‌కు ప్రత్యేకత ఉంది. మిలటరీ, పోలీసు, సమాచార సరఫరా, వ్యాయామం, క్రీడాకార వ్యవస్థలో సైకిల్‌కు ప్రత్యేకత ఉండడం గమనార్హం. నేడు ఎంతో మందికి సైకిల్ సేవలందిస్తోంది. పాల వ్యాపారులు, పేపర్‌బాయ్స్, క్రీడాకారులు, వ్యాయామ క్రీడలో, చిన్నపిల్లలకు, విద్యార్థులకు, వికలాంగులకు, వ్యాపారులతో పాటు ఎన్నో స్వచ్ఛంద సంస్థల్లో సైకిల్ కీలక సేవలందిస్తోంది. ఆరోగ్య రవాణా సాధనంగా పర్యావరణ సాదనంగా సైకిల్ ఉపయోగపడుతోంది. సైకిల్ వాడకం వల్ల ఇంధన సమస్య ఉండదు. భారతదేశంలో 1938లో సైక్లింగ్ క్రీడ మొదలైంది. సైక్లింగ్ సమాఖ్య ఆఫ్ ఇండియా ఈ క్రీడను జాతీయ క్రీడగా ప్రభుత్వం నిర్ణయించింది. మౌంటెన్ బైకింగ్ ప్రధాన క్రీడగామారింది. గీత 15 సంవత్సరాలుగా హిమాచల్‌లో ఈ సైకిల్ క్రీడను క్రమం తప్పకుండా నిర్వహిస్తుంది. ఈ క్రీడల్లో ఎంతో మంది ప్రపంచ ఛాంపియన్లుగా అవతరించారు. సిక్కిం ప్రభుత్వం పెద్ద మొత్తంలో సైకిల్ రేసు విజేతలకు బహుమతులు అందజేస్తుంది. ఆసియా, ఒలంపిక్ క్రీడల్లో సైక్లింగ్ క్రీడనుచేర్చింది తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేకంగా హైదరాబాదులో సైకిల్ ట్రాక్ ఏర్పాటు చేసింది. త్వరలో ఏపీ ప్రభుత్వం అమరావతిలో సైకిల్ ట్రాక్‌ను ఏర్పాటు చేసే ఆలోచనలో ఉంది.



జిల్లాలో ఏటా 15 వేల సైకిళ్ల అమ్మకాలు

నంద్యాల జిల్లాలో 30కు పైగా సైకిల్ స్టోర్‌లు ఉన్నాయి. నంద్యాల జిల్లాలో ఏటా 12 వేల నుంచి 15 వేల వరకు సైకిళ్ల అమ్మలు జరుగుతున్నాయి. ఆదరణ వంటి ప్రభుత్వ పథకాలతో సైకిళ్ల వినియోగం పెరిగింది. టైర్ల అమ్మరాలు, పంచర్ షాపులు, రేడియం షాపులు, పెయింటింగ్స్ విడి భాగాల చిరు వ్యాపారులు, పేద కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి.

ప్రభుత్వాలు అవగాహన కల్పించాలి



సైకిల్ తొక్కడం వల్ల కలిగే ఆరోగ్య లాభాలను ప్రభుత్వాలు ప్రజలకు అవగాహన కల్పించాలి. సైకిల్ పోటీలు నిర్వహించి గ్రామీణ స్థాయి నుంచి క్రీడాకారులను, విద్యార్థులను ప్రోత్సహించాలి. 40 యేళ్ల క్రితం మా తాత అహ్మద్ హుశేన్ సైకిల్ మెకానిక్‌గా ఉండేవారు. 1983లో 15 సైకిళ్లతో మా తండ్రి చాంద్ బాషా సైకిళ్ల వ్యాపారం ప్రారంభించారు. 2017లో షోరూం ప్రారంభించాం.

-సికిందర్‌బాషా, భారత్ సైకిల్ ఏజెన్సీ, నంద్యాల

అమ్మకాలు పెరిగాయి



1996 జూన్ 6న 150 సైకిళ్లతో వ్యాపారం ప్రారంభించాం. రూ.4 వేల నుంచి రూ. 40 వేల విలువైన సైకిళ్లు ఉన్నాయి. అప్పటి నంద్యాల ఎంపీ ఎస్పీవై రెడ్డి తన ఫ్యాక్టరీ కార్మికులకు 600 మందికి సైకిళ్లు ఇచ్చి సైకిళ్లను ప్రోత్సహించారు. పదేళ్ల క్రితం వరకు మోటారు సైకిళ్ల వినియోగంతో సైకిళ్ల అమ్మకాలు తగ్గుతున్న దశలో సైకిళ్ల మార్పుతో మళ్లీ గణనీయంగా పెరిగాయి. ఎక్కువగా చిన్నపిల్లల సైకిళ్ల అమ్మకాలు పెరిగాయి. పెద్దల సైకిళ్లు తగ్గిపోయాయి. కొత్తగా బ్యాటరీ సైకిళ్లు మార్కెట్లోకి రావడంతో పిల్లలు ఎక్కువగా ఇష్టపడుతున్నారు.

- కేదార్‌నాథ్, సుధాలక్ష్మి సైకిల్ మార్ట్, నంద్యాల



ఫ్యాన్సీ సైకిళ్లపై మొగ్గు



యువత ఎక్కువగా ఫ్యాన్సీ సైకిళ్లపై మొగ్గు చూపుతున్నారు. పాత మోడల్ తక్కువ అమ్మకాలు జరుగుతున్నాయి. 1961లో మా తాత బొగ్గరపు పుల్లయ్యశెట్టి సైకిల్ వ్యాపారం ప్రారంభించారు. అనంతరం మా తండ్రి రిక్షా పుల్లయ్య వ్యాపారాన్ని విస్తృతం చేసి రిక్షాల అమ్మకాలు ప్రారంభించారు. మూడు తరాలుగా చేస్తున్న ఈ వ్యాపారంలో ఎన్నో

- పవన్‌కుమార్, మహాలక్ష్మి సైకిల్ మార్ట్, నంద్యాల

సబ్సిడీలు కాదు.. గిట్టుబాటు ధర ఇవ్వాలి

- సంప్రదాయాల వెనుక శాస్త్రీయత
- ప్రవచనకర్త పద్మశ్రీ గరికపాటి నరసింహారావు

కర్నూలు కల్చరల్, జూన్ 2 (ఆంధ్రజ్యోతి): వ్యవసాయం చేసి అన్నం పెట్టే రైతులకు సబ్సిడీల కన్నా వారు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పిస్తే రైతుల్లో ఆత్మస్థైర్యం నింపినట్లు అవుతుందని ప్రముఖ ప్రవచనకర్త పద్మశ్రీ గరికపాటి నరసింహారావు అన్నారు. సోమవారం రాత్రి నగరంలోని టీజీవీ కళాక్షేత్రంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (టీఏఎంసీసీఐ) ఆధ్వర్యంలో, పరాశక్తి పవర్ టెక్నాలజీస్, పల్లెకిసాన్ సంస్థల సౌజన్యంతో ఏర్పాటు చేసిన రైతు చైతన్య వేదిక సదస్సులో ఆయన ముఖ్యవక్తగా ప్రసంగించారు. ఈ సదస్సును రాజ్యసభ మాజీ సభ్యుడు టీజీ వెంకటేశ్ జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. గరికపాటిని శాలువ, పూలదండ, జ్ఞాపికలతో టీజీ వెంకటేశ్ ఘనంగా సత్కరించారు. సదస్సులో గరికపాటి ప్రసంగిస్తూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విధానంతో రైతులకు ఎంతో మేలు జరుగుతుందని చెప్పారు. మన సంప్రదాయాలను మర్చిపోరాదని, వాటి వెనుక శాస్త్రీయత ఉన్నదని అన్నారు. పదేళ్ల క్రితం ఇజ్రాయిల్ దేశం నుంచీ బియ్యం దిగుమతి చేసుకునే పరిస్థితి ఉండేదని, నేడు ప్రపంచ దేశాలన్నీ భారత దేశ పంట ఉత్పత్తులపై ఆసక్తి చూపిస్తున్నాయని అన్నారు. అయితే దేశంలో పండించిన పంట దేశంలోని ప్రజలకు తొలుత చేరిన తర్వాతే విదేశాలకు పంపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత వెంకటరెడ్డి, బిల్లవరం వీర రాఘవ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టీజీవీ కళాక్షేత్రం అధ్యక్షులు పత్తి ఓబులయ్య, పద్మశ్రీ అవార్డు గ్రహీత వెంకటరెడ్డి, బిల్లవరం వీర రాఘవరెడ్డి, నిర్వాహక సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.



ప్రవచనాలు చేస్తున్న గరికపాటి నరసింహారావు



గరికపాటిని సత్కరిస్తున్న మాజీ ఎంపీ టీజీ వెంకటేశ్, టీజీవీ కళాక్షేత్రం అధ్యక్షులు పత్తి ఓబులయ్య

కర్నూలులో ఒకరికి కొవిడ్ పాజిటివ్

- రోగిని జీజీహెచ్ కొవిడ్ వార్డుకు తరలింపు



కర్నూలు హాస్పిటల్, జూన్ 2 (ఆంధ్ర జ్యోతి): కర్నూలు జిల్లాలో ఒకరికి కొవిడ్ పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది. ఆరు రోజుల క్రితం ఎమ్మిగనూరు మండలం కల్లుగోట్ల గ్రామానికి చెందిన ఓ 65ఏళ్ల వృద్ధుడు తీవ్ర ఆయాసం, జ్వరంతో కర్నూలు ప్రభుత్వాస్పత్రికి వచ్చారు. రోగికి మెడిసిన్ విభాగానికి చెందిన వైద్యులు అడ్మిషన్ చేయించుకున్నారు. రోగికి బీపీ, మధుమేహంతో పాటు ఆయాసం ఎక్కువ ఉండటంతో ఆర్‌టీపీసీఆర్ కొవిడ్ టెస్టు నిర్వహించారు. సోమవారం ఈ పరీక్షలో రోగికి కొవిడ్ పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది. వైద్యాధికారులు అధికారులు అప్రమత్తమయ్యారు. హాస్పిటల్ ఇన్‌చార్జి సూపరింటెండెంట్ డా.డి.శ్రీరాములు కొవిడ్ వార్డును సందర్శించారు. రోగి మెడికల్ వార్డు నుంచి కొవిడ్ వార్డుకు షిఫ్ట్ చేశారు.

అధికారుల నిర్లక్ష్యం..

కొవిడ్ కేసులు రాష్ట్ర వ్యాప్తంగా కేసులు బయట పడుతుండటంతో డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డీఎంఈ) ఆదేశాలతో కొద్దిరోజుల క్రితం కొవిడ్ వార్డును అధికారులు ఏర్పాటు చేశారు. పది మంచాల సామర్థ్యంతో వెంటిలేటర్లను ఉంచారు. కొవిడ్ వార్డుకు ఓనర్సింగ్ స్టాఫ్‌ను మూడు షిఫ్టులలో వేసి అదికారులు చేతులు దు లుపుకున్నారు. కొవిడ్ మందులు ఏర్పాటుచేసిన వైద్యులు, డ్యూటీ డాక్టర్లు, ఎంఎన్‌వో, ఎఫ్‌ఎన్‌వో, శానిటేషన్ సిబ్బందిని ఇంత వరకు నియమించకుండా అధికారులు నిర్లక్ష్యం వహించారు. జ్వరం, దగ్గు, జలుబు, గొంతునొప్పి లక్షణాలో ఎవరు వచ్చినా జనరల్ మెడిసిన్ వైద్యులే చికిత్స అందిస్తున్నారు.

సిబ్బందిని నియమిస్తాం:

ఆసుపత్రిలో కొవిడ్ పాజిటివ్ కేసు ఒకటి నమోదు అయ్యింది. పాత గైనిక్ వార్డులో ఏర్పాటుచేసిన కొవిడ్ వార్డులో పూర్తిస్థాయిలో సిబ్బంది, వైద్యులను నియమిస్తాం. రోగికి మధుమేహం, బీపీ, ఆయాసం, జ్వర లక్షణాలు ఉన్నాయి.

డా.డి.శ్రీరాములు, ఇన్‌చార్జి సూపరింటెండెంట్, జీజీహెచ్, కర్నూలు

ఉద్యోగుల్లో అవినీతి చెదలు

5వ పేజీ తరువాయి

బాధిత రైతు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. వీఆర్వోకు నగదు ఇస్తుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. ఇవన్నీ ఉదాహరణలు మాత్రమే.



చట్టానికి చిక్కకుండా వివిధ రూపాల్లో..

ఉమ్మడి కర్నూలు, నంద్యాలలోని రెవెన్యూ, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్, ట్రెజరీ, ఆర్టీఏ, పోలీసు, ఎక్సైజ్, ఇరిగేషన్, వైద్యఆరోగ్యశాఖ, గృహ నిర్మాణం, సాంఘిక సంక్షేమశాఖ, ఐసీడీఎస్, కమర్షియల్ ట్యాక్స్ తదతర ప్రధాన శాఖల్లో అవినీతి రాజ్యమేలుతోందనే ఆరోపణలు కలవు. ఆయా శాఖల్లో పనిచేసే కొందరు అధికారులు, సిబ్బంది విచ్చలవిడిగా దోచుకుంటున్నారు. ఆదాయానికి మించి ఆస్తులు కూడబెడుతున్నారనే విమర్శలున్నాయి. అవినీతిలో మునిగితేలుతున్న అధికారులు చట్టానికి చిక్కకుండా వివిధ రూపా(కొత్తవిధానాల)ల్లో లంచాలు పొందుతున్నారు. ఇదే క్రమంలో ఏసీబీ అధికారులు చేసే అరకొర దాడులతో ఆయా సందర్భాలకు అనుగుణంగా ఎప్పటికప్పుడు కొత్తదారులు వెతుక్కుంటూ మరీ అవినీతికి బాటలు వేసుకుంటున్నారని సమాచారం.

కనిపించని మార్పు...

ఉమ్మడి జిల్లాలో ఎక్కడ చూసినా.. ఏ శాఖను కదిలించినా.. అవినీతి జోరుగా సాగుతోందనే ప్రచారం జరుగుతుంది. పలుశాఖల్లో పనిచేస్తున్న కొందరు అధికారులు, సిబ్బంది చేతివాటం ప్రదర్శించి ఏసీబీకి పట్టుబడినా అవినీతి అధికారుల్లో మార్పు కనిపించడం లేదు. చివరకు ఎంతో కొంత సమర్పిస్తే తప్ప పనిచేయడం లేదనే ఆరోపణలున్నాయి. ప్రజల నుంచి పెద్దఎత్తున లంచాలు తీసుకుంటున్నారనే విమర్శలున్నాయి.

- నంద్యాల జిల్లాలో కొన్నేళ్లుగా నమోదైన కేసులు

సంవత్సరం	కేసులు
2015	12
2016	09
2017	18
2018	18
2019	19
2020	07
2021	12
2022	08
2023	13
2024	03
2025	02

(ఇప్పటి వరకు)

ఫిర్యాదులపైనే స్పందిస్తారనే ప్రచారం..

ఏసీబీ అధికారులు తమ దృష్టికి వచ్చినా ఫిర్యాదులపైనే స్పందిస్తారనే ప్రచారం ఉంది. బాధితులు వెళ్లి వారిని సంప్రదిస్తేనే వస్తారని.. లేకుంటే ఉదాసీనంగా వ్యవహరించి గాలికి వదిలేస్తారనే అభిప్రాయం లేకపోలేదు. అయితే నిఘా ఉంచి జిల్లాలో దాడులు మరింత పెంచితే తప్ప అవినీతిరాయుళ్ల ఆటకట్టించే అవకాశం కనిపించడం లేదు. వైసీపీ ఐదేళ్ల పాలనలో ఏసీబీ అధికారుల తనిఖీలు ఉమ్మడి కర్నూలు, నంద్యాల జిల్లాలో ఆశించిన స్థాయిలో జరగలేదు. ఇదే అదునుగా భావించి అక్రమార్కులు సైతం బరితెగించి లంచావతారం ఎత్తారు. పైసలిస్తే తప్ప పనిచేయని దుస్థితి. ఏడాదికి కనీసం 15 కేసులు మించకపోవడం పలు విమర్శలకు తావిస్తోంది.

కొంత అలజడి..

కొన్నేళ్లుగా ఉమ్మడి జిల్లాలో ఏసీబీ అధికారుల దాడులు ఆశించిన స్థాయిలో లేవు. అయినప్పటికీ పలు శాఖల్లో అవినీతి అధికారుల్లో మాత్రం కొంత అలజడి ఉంది. పలు శాఖల్లో పని చేస్తున్న అవినీతి అధికారులు, సిబ్బంది నేటికీ లంచాలకు చేయి చాపడం గమనార్హం. పట్టుబడిన సందర్భంలో మాత్రం ఉద్యోగులు, ఆయా శాఖల్లో కలవరం రేపుతోంది. తాజాగా ఆళ్లగడ్డ విద్యుత్‌శాఖ ఏడీఈ రవికాంత్‌చౌదరి ఏసీబీ అధికారులకు చిక్కాడు. కళ్లు చెదిరే ఆస్తులు, బంగారు నగలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ఉత్కంఠ రేపింది.

సమాచారం అందిస్తే చర్యలు..

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అవినీతిపరులు, ఆదాయానికి మించి ఆస్తులు కలిగిన అధికారులు, సిబ్బందిపై తమకు సమాచారం అందిస్తే చర్యలు తీసుకుంటాం. అక్రమార్కులను నియంత్రించడంలో ప్రజలు కూడా భాగస్వాములు కావాలి. ప్రభుత్వ ఉద్యోగులతో ఎవరైనా ఇబ్బందులు ఎదుర్కొంటే నేరుగా ఏసీబీ అధికారులను సంప్రదిస్తే వారి వివరాలను గోప్యంగా ఉంచుతాం. బాధితులు నేరుగా లేదంటే టోల్‌ఫ్రీ నెంబర్ 1064 ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చు.

- సోమన్న, డీఎస్పీ, ఏసీబీ కర్నూలు

దారి తప్పుతున్న నాలుగో సింహం

కర్నూలు క్రైం, జూన్ 2 (ఆంధ్రజ్యోతి): పోలీసులు దారి తప్పుతున్నారు. చట్టాన్ని దుర్వినియోగం చేస్తూ అవినీతి అక్రమాలకు తెర లేపుతున్నారు. ప్రమాదం జరిగితే ఓ రేటూ.. బెయిల్ కావాలంటే ఇంకో రేటూ.. కేసు పెట్టలన్నా మరో రేటూ.. రికవరీ చేసినా లాభమే.. చార్జ్‌సీట్లతో సంపాదనే.. కౌంటర్ కేసులుంటే రెండు వైపులా లాభమే.. ఇలా ఒక్కటేమిటీ.. ప్రతి స్టేషన్‌లో సంపాదన మూడు పువ్వులు.. ఆరు కాయలుగా సాగుతోంది. నాలుగో పట్టణ సీఐ మధుసూదన్‌గౌడు, హెడ్ కానిస్టేబుల్ రవికుమార్ రూ.80వేలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులు చిక్కిన ఘటనతో పోలీసు శాఖలో చర్చనీయాంశంగా మారింది.

- ట్రాఫిక్ విభాగంలో పని చేస్తున్న ఓ సీఐ బైక్ పోయిందని కేసు నమోదు చేసేందుకు రూ.3వేలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు చిక్కాడు. ఈయనతో పాటు ఓ కానిస్టేబుల్ కూడా అడ్డంగా బుక్కయ్యాడు. కోడుమూరు సర్కిల్ పరిధిలో ఓ ఎస్ఐ రూ.50వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డాడు
- ఐదేళ్ల క్రితం గోస్పాడు పోలీస్ స్టేషన్‌లో పనిచేసే ఎస్ఐ టీసీ పోయిందని సర్టిఫికేట్ ఇచ్చేందుకు రూ.30వేల లంచం తీసుకుంటూ ఏసీబీకి దొరికాడు
- ఆరేళ్ల క్రితం కర్నూలు తాలుకా పోలీస్‌స్టేషన్‌లో పనిచేస్తున్న ఓ సీఐ లంచం తీసుకుంటుండగా ఏసీబీకీ చిక్కాడు. ఈయనతో పాటు మరో కానిస్టేబుల్ కూడా ఏసీబీకే చిక్కాడు. ఐదేళ్ల కింద ఆదోనిలో ఓ సీఐ మద్యం వ్యాపారిని బెదిరించి అక్రమ వసూళ్లకు పాల్పడటంతో పోలీసు అధికారులు గుర్తించి ఆయనపై సస్పెన్షన్ వేటు వేశారు.
- కర్నూలు తాలుకా పోలీస్ స్టేషన్‌లో ఓ ముగ్గురు పోలీసు అధికారులు కుమ్మక్కై 105 కిలోల వెండి నగలు మాయం చేసి అమ్మేసుకున్నారు. ఈ ఘటన అప్పట్లో పోలీస్ శాఖలో సంచలనంగా మారింది. ఈ కేసులో ఓ ఇద్దరు అధికారులను సస్పెండ్ చేయగా.. మరో ఇద్దరిపై బదిలీ వేటు వేశారు.



హెడ్ కానిస్టేబుల్ రవికుమార్‌ను అదుపులోకి తీసుకున్న ఏసీబీ అధికారులు (ఫైల్)

అంతా సహాయకులే..

జిల్లా వ్యాప్తంగా పలు పోలీస్ స్టేషన్లలో ఉన్న సీఐలు తమకు అనుకూలంగా ఉన్న వారినే సహాయకులుగా నియమించుకుంటున్నారు. అతని ద్వారానే వసూళ్లకు పాల్పడుతున్నారు. ఏ చిన్న కేసైనా, పెద్ద కేసైనా అతని ద్వారా లావాదేవీలు నడుపుతున్నారు. ఏసీబీ అధికారులకు పట్టుబడిన పలు పోలీసు అధికారుల కేసులను పరిశీలిస్తే.. పోలీసు అధికారితో పాటు వారి కింద పని చేస్తే ఏఎస్ఐ, హెడ్ కానిస్టేబుళ్లు కూడా ఏసీబీలకు చిక్కుతున్నారు.

'అవినీతి' పోలీసుల ఇళ్లలో సోదాలు

- నిందితులను కోర్టులో హాజరుపరిచిన ఏసీబీ
- 14 రోజుల పాటు రిమాండ్
- కర్నూలు జిల్లా జైలుకు తరలింపు

కర్నూలు క్రైం, జూన్ 2 (ఆంధ్రజ్యోతి): లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడిన కర్నూలు నాలుగో పట్టణ సీఐ మధుసూదన్‌గౌడు, హెడ్ కానిస్టేబుల్ రవికుమార్ ఇళ్లల్లో ఏసీబీ అధికారులు సోమవారం సోదాలు నిర్వహించారు. రూ.80వేలు లంచం తీసుకుంటూ సీఐ, హెడ్ కానిస్టేబుళ్లు ఆదివారం ఏసీబీ అధికారులకు పట్టుబడిన విషయం తెలిసిందే. సోమవారం తెల్లవారుజామున 4 గంటల వరకు నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్‌లోనే వీరిద్దరిని విచారించారు. అనంతరం ఏసీబీ ఓ బృందం ఏల్కూరు బంగ్లాలో ఉన్న సీఐ మధుసూదన్‌గౌడు ఇంట్లో తనిఖీలు చేశారు. మరో బృందం గణేష్‌నగర్‌లో ఉన్న హెడ్‌కానిస్టేబుల్ రవి కుమార్ ఇంట్లో తనిఖీలు చేశారు. హెడ్‌కానిస్టేబుల్ ఇంట్లో మధ్యాహ్నం 2 గంటల వరకు తనిఖీలు చేసి ఆదాయానికి మించి ఆస్తులకు సంబంధించి ఎలాంటి ఆధారాలు దొరక్కపోవడంతో కుటుంబసభ్యులతో సంతకాలు చేయించుకున్నట్లు తెలిసింది. అలాగే సీఐ ఇంట్లో సాయంత్రం 6 గంటల వరకు తనిఖీలు చేశారు. ఈయన ఇంట్లో మాత్రం పలు కీలక డాక్యుమెంట్లు, ఆధారాలు లభించినట్లు సమాచారం. అయితే సీఐ ఇంట్లో జరిగిన సోదాలపై కూడా వివరాలు వెల్లడించే విషయంలో ఏసీబీ అధికారులు గోప్యత పాటించారు. గతంలో ఎవరి ఇళ్లలోనైనా సోదాలు చేస్తే అన్ని వివరాలు వెల్లడించేవారు. ప్రస్తుతం మాత్రం ఎలాంటి వివరాలు చెప్పకుండా గోప్యత పాటించడం సర్వత్రా చర్చనీయాంశమైంది.

కోర్టులో హాజరు, రిమాండ్

లంచం తీసుకుంటూ పట్టుబడ్డ సీఐ మధుసూదన్ గౌడ్, హెడ్ కానిస్టేబుల్ రవికుమార్‌లను ఏసీబీ అధికారులు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం వారిని ఏసీబీ కోర్టులో హాజరుపరిచారు. ఏసీబీ తరపున వాదనలు విన్న న్యాయాధికారి నిందితులను 14 రోజుల పాటు రిమాండ్‌కు విధించారు. దీంతో ఏసీబీ అధికారులు నిందితులను జిల్లా కేంద్రంలోని పంచలింగాల జైలుకు తరలించారు.

క్యూఆర్ కోడ్‌తో బిల్లుల చెల్లింపు

- జూన్ నుంచి విద్యుత్ శాఖలో అమలు
- కరెంటు బిల్లుల చెల్లింపు ఇక సులభం
- స్కాన్ చేయగానే వినియోగదారుల వివరాలు
- ప్రభుత్వ సర్వీసులకు లేని నూతన విధానం

నంద్యాల కల్చరల్/ మద్దికెర, జూన్ 2 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ బిల్లుల చెల్లింపు ప్రక్రియను మరింత సులభతరం చేసేందుకు విద్యుత్ శాఖ అడుగులు వేసింది. క్యూఆర్ కోడ్ ద్వారా బిల్లుల చెల్లింపు ప్రక్రియ వినియోగదారులకు జూన్ నుంచి అందుబాటులోకి తీసుకువచ్చింది. వినియోగదారులు చెల్లించే ఈ బిల్లును క్యూఆర్ కోడ్‌ను ప్రవేశపెట్టింది. కొన్ని రోజుల క్రితం వరకు ఫోన్‌పే, గూగుల్‌పే ద్వారా బిల్లుల చెల్లింపు జరిగేది. ప్రస్తుతం వాటిని నిలిపివేశారు. దీంతో మరలా తిరిగి వినియోగదారులు విద్యుత్ బిల్లులు చెల్లించడానికి కార్యాలయానికి వెళ్లేవారు. విద్యుత్ సేవలను మరింత సులువు చేసేందుకు క్యూఆర్ కోడ్‌ను అందుబాటులోకి తెచ్చామని మద్దికెర మండల విద్యుత్ ఏఈ మహ్మద్ రఫీ సోమవారం తెలిపారు. మండలంలో మొత్తం 11గ్రామాలు, 8 పంచాయతీలు ఉన్నాయి. దాదాపు 11వేలకు పైగా విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. జూన్ నెల నుంచి విద్యుత్ బిల్లుల్లోనే క్యూఆర్ కోడ్ రావడం వల్ల విద్యుత్ బిల్లులు చెల్లించడానికి సులువు అవుతుందని వినియోగదారులు అన్నారు.

చెల్లింపు ఇలా..

ఈ నెలలో జారీచేస్తున్న విద్యుత్ బిల్లులో ఈ విధానాన్ని తీసుకొచ్చింది. ఫోన్ పే, గూగుల్ పే, పేటీఎం, వాటి ద్వారా విద్యుత్ బిల్లుపై వున్న క్యూఆర్‌కోడ్‌ను స్కాన్ చేయాలి. సంబంధిత వినియోగాదారులకు చెందిన బిల్లు యొక్క మొత్తాన్ని చూపిస్తుంది. వినియోగాదారుడు ఆయా యాప్‌ల ద్వారా కంటిన్యూ చేసి పాస్‌వర్డ్ కొట్టి ఓకే చేసిన వెంటనే విద్యుత్ బిల్లు చెల్లింపు జరిగిపోతుంది.



జిల్లాలో 7 లక్షల విద్యుత్ కనెక్షన్లు ...

జిల్లాలో గృహ వినియోగాదారులు దాదాపుగా 5,30,000, వాణిజ్య కనెక్షన్లు 75వేలకు పైగా, పరిశ్రమల కనెక్షన్లు 14వేలు, వ్యవసాయ కనెక్షన్లు 60వేలు, ప్రభుత్వ కార్యాలయాలు, వీధిదీపాలు ఇతరత్ర కనెక్షన్లు కూడా వున్నాయి. మొత్తం జిల్లాలో 7లక్షలకు పైగా విద్యుత్ కనెక్షన్లు వున్నాయి. నూతన విధానం ప్రభుత్వ సర్వీసులకు లేదని తెలస్తోంది. అరియర్స్, బిల్లు పెండింగ్‌లో ఉన్న వినియోగదారులకు ఈ వెసులుబాటు ఉండదని అధికారుల చెబుతున్నారు. గతనెల బిల్లు చెల్లించకపోయినా ఈనెల బిల్లులో ఈ క్యూఆర్‌కోడ్ కనిపించదని విద్యుత్ శాఖ అధికారులు అంటున్నారు.

సేవలు మరింతచేరువ చేసేందుకు...

విద్యుత్ సేవలు వినియోగదారులకు మరింత చేరువ చేసేందుకు క్యూఆర్‌కోడ్ విధానాన్ని అందుబాటులోకి తీసుకువచ్చాం. ప్రభుత్వ సర్వీసులు మినహా అన్ని ప్రైవేటు సర్వీసులన్నింటిలోనూ ఈ ప్రక్రియ ను అందుబాటులోకి తీసుకువచ్చాం. బిల్లులు ఏవిధంగా చెల్లించాలో బిల్లు రీడర్స్ వినియోగాదారులకు అవగాహన కల్పించాలని కూడా చెప్పాం.

- సుధాకర్‌కుమార్, ఎస్ఈ, విద్యుత్ శాఖ, నంద్యాల

బిల్లు చెల్లింపు చాలా ఈజీ..



క్యూఆర్‌కోడ్ ద్వారా విద్యుత్ బిల్లు చెల్లింపు చాలా ఈజీగా ఉంది. మన వద్ద ఫోన్‌పేలో తగినంత మొత్తం వుంటే ఎప్పుడైనా బిల్లు చెల్లించొచ్చు. వీటి ద్వారా టైమ్‌తో పాటు బిల్లు చెల్లింపు కేంద్రానికి వెళ్లకుండా బిల్లు చెల్లించే అవకాశముంది.

క్రిష్ణ మౌర్య, విద్యార్థి

ఆర్‌టీఈ యాక్ట్ ద్వారా 2,289 మంది విద్యార్థుల ఎంపిక

కర్నూలు ఎడ్యుకేషన్, జూన్ 2 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో విద్యాహక్కు చట్టం (209) ప్రకారం 12(1) కింద ఒకటో తరగతిలో ప్రైవేటు, కార్పొరేట్ కళాశాలలో ప్రవేశాల కోసం మొదటి విడత ద్వారా 2289 మంది విద్యార్థులను ఎంపిక చేసినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ పాల్ సోమవారం తెలిపారు. ఉచిత ప్రవేశాల కోసం 3362 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా, మొదటి విడత ల్యాటరీ పద్ధతి ద్వారా 2289 మందిని ఎంపిక చేసినట్లు తెలిపారు. ఎంపికైన వారిని ఆయా పాఠశాలల్లో ప్రవేశాలు పొందేలా ఉప విద్యాశాఖ అధికారులు, మండల విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

చిరుత దాడిలో దూడ మృతి

వెలుగోడు, జూన్ 2 (ఆంధ్రజ్యోతి): నల్లమల అటవీ సమీప ప్రాంతంలోని గట్టు తాండలో సోమవారం తెల్లవారుఝామున చిరుతపులి ఆవులమందపై దాడి చేసింది. ఓ ఆవుదూడను అటవీ ప్రాంతంలోకి లాక్కెళ్లినట్లు బాధితుడు లక్ష్మానాయక్ తెలిపారు. ఈ విషయాన్ని బాధితుడు అటవీశాఖ అధికారులకు సమాచారం అందించగా అటవీశాఖ సిబ్బంది గోపి, అటవీశాఖ పశు వైద్యాధికారి జుబేరు అక్కడికి చేరుకొని వివరాలు సేకరించారు. ఈ విషయంపై అటవీశాఖ అధికారి ఎంఎ ఖాన్ వివరణ కోరగా చిరుత దాడి చేసిన విషయం వాస్తవేమనని, బాధితుడికి నష్ట పరిహారం అందేల చర్యలు తీసుకొంటామని తెలిపారు.

వివాహిత ఆత్మహత్య

పత్తికొండ, జూన్ 2 (ఆంధ్రజ్యోతి): పట్టణానికి చెందిన అంజనేయనగర్ సమీపంలో ఓ వివాహిత సోమవారం ఆత్మహత్యకు చేసుకుంది. వివరాల మేరకు.. కొత్త ఎక్సైజ్ కార్యాలయం సమీపంలో కల్పన(30) భర్త రాజశేఖర్ ఆచారితో కలిసి ఉంటోంది. సోమవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. సమాచారం అందుకున్న సీఐ జయన్న సిబ్బందితో కలిసి స్థలాన్ని పరిశీలించారు. మృతురాలి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టారు. మృతురాలికి ఇద్దరు సంతానం. ఆత్మహత్యకు కారణాలు తెలియాల్సి ఉంది.

తల్లిదండ్రులు మందలించారని..

- పురుగుమందు తాగి బాలుడి బలవన్మరణం

ఓర్వకల్లు, జూన్ 2 (ఆంధ్రజ్యోతి): తల్లిదండ్రులు మందలించడంతో ఓ బాలుడు పురుగుమందు తాగి బలవన్మరణానికి పాల్పడ్డాడు. మండంలోని లొద్దిపల్లెలో సోమవారం ఈ ఘటన చోటుచేసుకున్నట్లు ఎస్ఐ సునీల్‌కుమార్ తెలిపారు. వివరాలు.. గ్రామానికి చెందిన కురువ రామకృష్ణ (16) 9వ తరగతి వరకు చదివాడు. నిత్యం సెల్‌ఫోన్ చూసేవాడు. దీంతో తల్లిదండ్రులు మందలించారు. మనస్థాపం చెంది పురుగుమందు తాగాడు. హుటాహుటిన కర్నూలు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్సపొందుతూ మృతిచెందాడు. తండ్రి కురువ వెంకటరమణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

ట్రాక్టర్ ట్రాలీ బోల్తా.. కార్మికుడి మృతి

బనగానపల్లె, జూన్ 2(ఆంధ్రజ్యోతి): బనగానపల్లె మండలం నందివర్గం పోలీస్‌స్టేషన్ పరిధిలోని పలుకూరు గ్రామం వద్ద నాపరాయి ట్రాక్టర్ ట్రాలీ బోల్తా పడడడంతో బేతంచెర్ల మండలం బుగ్గానుపల్లె గ్రామానికి చెందిన నాపరాయి కార్మికుడు చాకలి నాగేశ్ (30) సోమవారం మృతి చెందాడు. పలుకూరు నుంచి బేతంచెర్లకు నాపరాయిని ట్రాక్టర్‌లో తీసుకు వెళ్తుండగా పలుకూరు ఉన్నత పాఠశాల సమీపంలో ఎదురుగా వస్తున్న మోటార్ సైకిలిస్టును తప్పించబోయిన ట్రాక్టర్ బోల్తా పడింది. ఈ ప్రమాదంలో నాపరాళ్లు నాగేశ్ మీద పడడంతో మృతి చెందాడు. ఆయన మృతదేహాన్ని బనగానపల్లె ప్రభుత్వ వైద్యశాలకు పోస్టుమార్టంకు తరలించారు. నందివర్గం పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మృతుడికి రమాదేవి భార్య, ఇరువురు చిన్నారులు ఉన్నట్లు తెలుస్తోంది. మృతుని తండ్రి నాగరాజు, బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు నందివర్గం ఎస్ఐ వెంకటసుబ్బయ్య తెలిపారు.

పాము కాటుతో మహిళ..

బేతంచెర్ల, జూన్ 2 (ఆంధ్రజ్యోతి): బేతంచెర్ల మండలంలోని



రంగమ్మ(ఫైల్)

ఆర్ఎస్ రంగాపురం గ్రామానికి చెందిన మహిళ పాము కాటుకు గురై మృతి చెందింది. ఈ సంఘటన సోమవారం జరిగింది. గ్రామానికి చెందిన తులసికొండ తిమ్మయ్య భార్య రంగమ్మ (46) పొలంలో మధ్యాహ్నం వేరుశనగ పంట తీస్తుండగా.. ఆమె చేతికి పాము కాటు వేసింది. కూలీలు బేతంచర్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స చేయించారు. పరిస్థితి విషమించడతో మెరుగైన వైద్యం కోసం కర్నూలు ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతురాలికి నలుగురు సంతానం ఉన్నారు.

పెళ్లి బృందంపై వైసీపీ శ్రేణుల దాడి

- కోసిగిలో ఘటన, పలువురికి గాయాలు
- 11 మంది వైసీపీ వర్గీయులపై కేసు నమోదు



కోసిగిలోని 3వ వార్డులో పెళ్లి బృందంపై దాడి చేస్తున్న వైసీపీ సానుభూతిపరులు

కోసిగి, జూన్ 2 (ఆంధ్రజ్యోతి): వివాహం అనంతరం ఊరేగింపు నిర్వహిస్తున్న పెళ్లి బృందంపై వైసీపీ నాయకులు దాడి చేసిన సంఘటన కర్నూలు జిల్లా కోసిగి మండలం 3వ వార్డులో సోమవారం రాత్రి చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. కోసిగిలోని మూడో వార్డుకు చెందిన టీడీపీ నాయకుడు పోతుల తాయన్న కుమారుడి వివాహం అనంతరం గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీకి సంబంధించిన పాటలు పెట్టారంటూ ఆ కాలనీలోని వైసీపీ శ్రేణులు మూకుమ్మడిగా ఆ పెళ్లి బృందంపై దాడి చేసి గాయపరిచారు. దీంతో బాధితులు పోతుల నరసమ్మ, పోతుల తాయన్న, పోతుల నాగరాజు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. వైసీపీకి చెందిన పెండేకంటి లోకారెడ్డి, రాజశేఖర్, గోవిందు, శ్రీరాములుతో పాటు మరి కొంత మంది తమపై దాడి చేసి గాయపరిచారని, మహిళల మెడల్లోని మంగళసూత్రాలు, బంగారు చైన్లు లాగేసుకున్నారని వారు ఫిర్యాదులో పేర్కొన్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు 11 మందిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ హనుమంతరెడ్డి తెలిపారు.



వైసీపీ నాయకులే దాడి చేశారని చెబుతున్న టీడీపీ శ్రేణులు

పల్లె పాలవెల్లి



పాలు పోస్తున్న రైతు

అధిక పాలు ఇచ్చే జాతులు

ఆవులు - హెచ్‌ఎఫ్, జెర్సీ, సాహివాల్

గేదెలు - ముర్రా, జఫ్రాబాది, మెహసానా

నంద్యాల ఎడ్యుకేషన్, జూన్ 2 (ఆంధ్రజ్యోతి): మనిషి తీసుకునే ఆహారంలో పాలు ప్రధానం. ఆహారపరంగానే కాకుండా ఆధ్యాత్మిక విషయాల్లో కూడా పాలకు ప్రత్యేకమైన స్థానం ఉంది. పాల ప్రత్యేకత గురించి ప్రజల్లో చైతన్యం కల్గించడానికి ప్రతి ఏడాది ప్రపంచ పాల దినోత్సవాన్ని నిర్వహిస్తారు. మన దేశంలో అత్యధికంగా టీ, కాఫీ తాగనిదే రోజు గడవదు. ప్రపంచ పాల ఉత్పత్తిలో భారతదేశం మొదటి స్థానంలో ఉంది. మన జిల్లాలో వ్యవసాయం తర్వాత ఎంతో మందికి జీవనోపాధి కల్పిస్తున్న రంగాల్లో పాడిపరిశ్రమ ఒకటి. వ్యవసాయ రంగానికి తోడుగా పాడిపరిశ్రమ గ్రామీణ జీవితంలో, ఆర్థిక వ్యవస్థలో ప్రధానం. రైతులు పాల ఉత్పత్తితో స్వయం సమృద్ధి చెందారు. మధ్యవర్తులపై ఆధారపడకుండా ప్రత్యక్షంగా మార్కెట్‌కు పాలు విక్రయించే అవకాశాలు పెరిగాయి.



నంద్యాల జిల్లాలో 1.2 లక్షల అవులు, 2.94 లక్షల గేదెలు ఉన్నాయి. అందులో పునరుత్పత్తి సామర్థ్యం కల్గిన ఆవులు 72 వేలు, గేదెలు 1.74 లక్షలు ఉండగా మొత్తం 2.48 లక్షలు గేదెలు, అవులు ఉన్నా యి. అలాగే మిల్క్ యాని మల్స్ 43వేల ఆవులు, 1.04 లక్షల గేదెలు ఉన్నా యి. మొత్తం 4,14,395 ఆవులు, గేదెలు ఉన్నా యి. ప్రతిరోజు సగటున ఇండియన్ స్టాండర్స్ ప్రకారం ప్రతి మనిషి 500 గ్రాముల పాలు తీసు కుంటున్నారు. దీని ప్రకారం మన జిల్లాలో 10 లక్షల లీటర్ల పాలు అవసరం. కానీ మన జిల్లాలో అంతకు మించి 1.53 లక్షల లీటర్ల పాలు అదనంగా ఉత్పత్తి జరుగుతున్నాయి. ఆంధ్రప్రదేశ్ స్టాండర్స్ ప్రకారం ప్రతి మనిషి 800 గ్రాములు తీసుకొంటు న్నారని గణాంకాలు చెబుతు న్నాయి. ఈ ప్రకారం జిల్లాకు 16 లక్షల లీటర్ల పాలు అవసరం. అంటే 4.47 లక్షల లీటర్ల లోటు ఉంది. దీంతో పాల ఉత్పత్తిని ప్రభుత్వం మరింత పెంచేందుకు పాడి రైతులకు అండగా ఇటీవలే పలు చర్యలు తీసుకున్నారు.



పశువుల కోసం ప్రభుత్వం నిర్మించిన నీటితొట్లు

ప్రభుత్వ ప్రోత్సాహకాలు ఇవీ..

వైసీపీ ప్రభుత్వం పాడి పరిశ్రమపై చూపిన నిర్లక్ష్యం కారణంగా పాల దిగుబడి తగ్గిపోయింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పశువులకు ప్రధానంగా షెడ్లను నిర్మించేందుకు ఎన్‌ఆర్‌ఈజీఎస్ పథకం ద్వారా 90శాతం సబ్సిడీతో రైతులను ప్రోత్సహిస్తూ మినీ గోకులాల నిర్మాణాలను చేపట్టింది. జిల్లాలో రికార్డు స్థాయిలో 854 మంజూరు కాగా 750 షెడ్‌లకు పైగా పూర్తయ్యాయి. జిల్లాలో రూ.12 లక్షల సబ్సిడీతో మూడేళ్ల వరకు వర్తించేలా పశువులకు బీమా సౌకర్యాన్ని కల్పించారు. అలాగే వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా పశునీటితొట్టిలు ఏర్పాటు చేశారు. ఎన్‌ఆర్‌ఈజీఎస్ పథకం కింద పశువులకు పచ్చిగడ్డి ఎల్లప్పుడు లభించే విధంగా 10సెంట్ల నుంచి 50సెంట్ల వరకు పాడిరైతులు పచ్చిగడ్డి సాగు చేసుకునేలా ప్రోత్సహిస్తూ 90శాతం ప్రభుత్వ వాటాగా నిధులను మంజూరు చేసింది. అలాగే ప్రస్తుతం పశువులకు జిల్లాకు 200 మెట్రిక్ టన్నుల పశుదాణా కూడా రైతులకు పంపిణీ చేస్తున్నారు.

4,14,395 ఆవులు, గేదెలు

పాడి పరిశ్రమకు ప్రభుత్వ ప్రోత్సాహకాలు

రోజూ 60 లీటర్ల పాలు ఇస్తున్నాయి



నాకు 10 పాడిగేదెలు ఉన్నాయి. ప్రతిరోజు 60 నుంచి 70 లీటర్ల పాలు ఇస్తున్నాయి. వట్టిగడ్డితో పాటు ప్రతిరోజు పచ్చిగడ్డి వేయడంతో పాటు, పరిసరాల పరిశుభ్రత కూడా ముఖ్యం. షెడ్డులో ఎప్పుడూ గాలి, వెలుతురు ఉండాలి. ఏ చిన్న సమస్య వచ్చినా పశువైద్యులను సంప్రదిస్తు న్నాం. మరింత దిగుబడి సాధించడానికి ప్రయత్నిస్తున్నాం. **- గురునాథరెడ్డి, బూజునూరు, గడివేముల మండలం**

ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాం



నాకు 9 గేదెలున్నాయి. ఐదు చూడిగేదెలు ఉండగా ప్రస్తుతం నాలుగు గేదెలు పాలు ఇస్తున్నాయి. ప్రతి రోజు 30 లీటర్ల పాలు వస్తున్నాయి. పాలను డెయిరీలకు ఇక్కడే విక్రయిస్తున్నాం. గేదెలకు క్రమం తప్పకుండా వైద్యుల సలహాతో వ్యాక్సినేషన్ వేయిస్తున్నాం. గేదెలకు రాత్రి పూట దోమతెరలను వాడుతున్నాం. దూడల పెంపకంలో శ్రద్ధ తీసుకున్నాం. **- రాంబాబు, బుక్కాపురం, మహానంది మండలం**

మంచి ఉత్పాదకత ఉండే జాతి పశువులను పెంచాలి



పాల ఉత్పత్తి పెరగాలంటే మెరుగైన లక్షణాలతో ఉన్న జాతి పశువులను పెంచుకోవాలి. గేదెలు, ఆవులు ప్రతి మూడు లీటర్ల పాలు ఇచ్చిన ప్పుడు వాటికి కేజీ దాణా ఇవ్వాలి. ప్రతిరోజు ఎండుగడ్డితో పాటు 20నుంచి40 కేజీల పచ్చిగడ్డి ఇవ్వాలి. పశువులకు దాణా ఎంత అవసరమో వాటికి నీడ కూడా అంతే అవసరం. రెగ్యులర్‌గా వ్యాక్సినేషన్, డీ వార్మింగ్ చేయించాలి. మంచినీరు తాపాలి. పశువైద్యులను సంప్రదిస్తూ ఉండాలి.

- డాక్టర్ గోవింద్‌నాయక్, జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి, నంద్యాల

దేవదాయ భూములు కొట్టేశారు..!

- 26.91 ఎకరాలు కైవసం చేసుకున్న వైసీపీ నాయకులు
- ఆ భూముల విలువ రూ.3-4 కోట్లు పైమాటే
- రెవెన్యూ రికార్డుల్లో జంగం మఠం భూములుగా నమోదు
- దేవదాయ భూములు రక్షించాలని టీడీపీ నాయకుల ఫిర్యాదు



జేసీకి వినతి పత్రం ఇస్తున్న నాయకులు

కర్నూలు, జూ 2 (ఆంధ్రజ్యోతి): తుగ్గలి గ్రామంలో దేవదాయ భూములను వైసీపీ నాయకులు సొంతం చేసుకున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పట్టాదారు పాసుపుస్తకాలు తీసుకొని దర్జాగా ప్రభుత్వ సదుపాయాలు అనుభవిస్తున్నారు. రెవిన్యూ రికార్డుల్లో ఇప్పటికీ జంగం మఠం భూముగా కనిపిస్తున్నప్పటికీ, వాటిని స్వాధీనం చేసుకున్నారని టీడీపీ సీనియర్ నాయకుడు, ఏపీ శాలివాహన కార్పొరేషన్ మాజీ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర, ఆ గ్రామ సర్పంచి రవిప్రకాశ్ సోమవారం జాయింట్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో జాయింట్ కలెక్టర్ (జేసీ) బి. నవ్యను కలిసి తుగ్గలి రెవెన్యూ గ్రామం పరిధిలో సర్వే నంబరు 604/ఏ1లో 5.16 ఎకరాలు, సర్వే నంబరు 604/బి1లో 3.70 ఎకరాలు 605/ఏ1లో 14.75 ఎకరాలు, సర్వే నంబరు 605/ఏ2లో 0.50 సెంట్లు, సర్వే నంబరు 605/బిలో 2.80 ఎకరాలు కలిపి 26.91 ఎకరాలు జంగం మఠం పేరుతో, పెరవళి రంగయ్య పేరిట ఉన్నాయని తెలిపారు. అక్కడ ఎకరం రూ.10-15లక్షలకు పైగా పలుకుతున్నదని, అన్యాక్రాంతమైన దేవదాయ భూముల విలువ రూ.3-4 కోట్లకుపైగా ఉంటుందని అన్నారు. గతంలో తమ పలుకుబడి, అధికారం అడ్డం పెట్టుకొని రెవెన్యూ రికార్డులను మార్చేసి, పట్టాదారు పాసుపుస్తకాలు తీసుకున్నారని అన్నారు. ఆ రికార్డులను తనఖా పెట్టి బ్యాంకుల్లో రుణాలు, ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీలు, రైతు భరోసా సాయం తీసుకున్నారని ఆరోపించారు. పై సర్వే నంబర్ల భూములపై సమగ్ర విచారణ జరిపి స్వాధీనం చేసుకొని దేవదాయ శాఖకు లేదా జంగం మఠంకు అప్పగించాలని ఫిర్యాదు చేశారు. దీనిపై సమగ్ర విచారణ చేయిస్తామని, దేవదాయ భూములని తేలితే తప్పక స్వాధీనం చేసుకుంటామని జాయింట్ కలెక్టర్ హామీ ఇచ్చినట్లు తెలిపారు.

రోడ్లు భవనాల స్థలం కూడా వదల్లేదు

వైసీపీ నాయకులు తుగ్గలిలో రోడ్లు, భవనాల శాఖ (ఆర్ అండ్ బీ) స్థలాను కూడా వదల్లేదని తుగ్గలి నాగేంద్ర ఆరోపించారు. తుగ్గలి పోలీస్ స్టేషన్ ఎదురుగా ఎంతో విలువైన రోడ్లు భవనాల శాఖ స్థలాలను ఆక్రమించి ఏకంగా షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించి నెలనెల రూ.లక్షలు బాడుగుల రూపంలో వసులు చేస్తున్నారని వివరించారు. దీనిపై కూడా సమగ్ర విచారణ చేసిన రోడ్లు భవనాల శాఖకు చెందిన విలువైన స్థలాలను సంరక్షించాలని కోరుతూ జాయింట్ కలెక్టరు బి. నవ్యకు మరో ఫిర్యాదు చేశారు.

వేధింపులు తాళలేక ఆత్మహత్యాయత్నం

- వైసీపీ కార్యకర్త వీడియో వైరల్



వీడియోలో ప్రవీణ్

పత్తికొండ, జూన్ 2(ఆంధ్రజ్యోతి): పత్తికొండ మండలం దూదెకొండ గ్రామానికి చెందిన ప్రవీణ్ అనే యువకుడు ఆదివారం రాత్రి పురుగు మందు తాగి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించాడు. పత్తికొండ ఆసుపత్రిలో ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే ఆత్మహత్యాయత్నానికి ముందు ప్రవీణ్ మాట్లాడిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

హైకోర్టు, సుప్రీంకోర్టు జడ్జీలకు విన్నవించుకున్నట్లుగా ప్రవీణ్ వీడియోలో ప్రస్తావించాడు. రాష్ట్రంలో వైసీపీ కార్యకర్తలపై కూటమి ప్రభుత్వం అక్రమ కేసులతో ఇబ్బందులు పెడుతుందని దీనిపై విచారణ చేయాలని పేర్కొన్నాడు. కేవలం తాను వైసీపీ కార్యకర్తగా ఉన్నాడన్న నెపంతో గ్రామానికి చెందిన కొందరు కక్ష పూరితంగా వ్యవహరిస్తున్నారని, దీనికితోడు స్థానిక పోలీసులు తనపై తప్పుడు కేసులు బనాయించడంతో తాను ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు పేర్కొన్నాడు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వైసీపీపై ఈ విధంగా వ్యవహరిస్తుందని రక్షణ కల్పించాలని పేర్కొన్నాడు. పత్తికొండ సీఐ కూటమి నేతల ఒత్తిళ్లతో వేధింపులకు పాల్పడుతున్నాడని, తనను, తన కుటుంబాన్ని రక్షించాలని కోరారు. ప్రవీణ్ మాట్లాడినట్లు సోషల్ మీడియాలో ఈ వీడియో వైరల్ కావడం ముందు రోజే పురుగుమందు తాగడంతో పత్తికొండ ప్రాంతంలో చర్చనీయాంశంగా మారింది. ఈ విషయంపై పత్తికొండ సీఐ జయన్నను వివరణ కోరగా కుటుంబ గొడవల కేసుతో రాజకీయ పార్టీలతో సంబంధం లేదన్నారు. దీనికి అప్పులే కారణమని తేలిందన్నారు.

సమన్వయంతో కార్యాచరణ

- ఆర్‌యూ వీసీ వెంకట బసవరావు



మాట్లాడుతున్న ఆర్‌యూ వీసీ వెంకట బసవరావు

కర్నూలు అర్బన్, జూన్ 2(ఆంధ్రజ్యోతి): న్యాక్‌లో గ్రేడ్ సాధించే దిశగా అన్ని విభాగాల హెచ్‌వోడీలు సమన్వయంతో పనిచేసేలా కార్యాచరణ రూపొందించుకున్నామని ఆర్‌యూ వీసీ వెంకట బసవరావు అన్నారు. సోమవారం రాయలసీమ యూనివర్సిటీలోని కాన్ఫరెన్స్ హాల్‌లో అన్నివిభాగాల హెచ్‌వోడీలు, రెక్టార్ ఎన్‌టీకే నాయక్, రిజిస్ట్రార్ బోయ విజయ కుమార్‌తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు మెరుగైన విద్య, వసతులే లక్ష్యంగా కొత్త ఏడాది ప్రణాళికతో సిద్ధంగా ఉన్నామని అన్నారు. వనరులు, సౌకర్యాల్లో పురోగతి సాధించేందుకు లక్ష్యాలను నిర్దేశించామని తెలిపారు. క్యాంటమ్ టెక్నాలజీ, పునరుత్పా దక శక్తి వనరులు, డ్రోన్ టెక్నాలజీకు సంబంధించి క్యాంపస్‌లో విద్యార్థులకు సర్టిఫికెట్ కోర్సులను ప్రారంభించామన్నారు. డీన్‌లు సుందరానంద పుచ్చా, భరత్, పరీక్షల విభాగం సీవీ కృష్ణారెడ్డి, కంట్రోలర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్లు, పీఆర్‌వో రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీలో డ్యూయల్ కోర్సులకు సిద్ధం కండి

డిగ్రీ కోర్సులను సింగిల్ మేజర్ కోర్సుల నుంచి డ్యూయల్ మేజర్ కోర్సులుగా మార్పు చేయడంతో విద్యార్థులకు మరిన్ని అవకాశాలు అందుబాటులోకి వస్తాయని ఉపకులపతి వి. వెంకట బసరావు అన్నారు. సోమవారం రాయలసీమ యూనివర్సిటీ కాన్ఫరెన్సు హాలులో ఉమ్మడి కర్నూలు, నంద్యాల జిల్లాలకు అనుబంధంగా ఉన్న డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాళ్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ డ్యూయేల్ మేజర్ సబ్జెక్టులుగా కాలేజీలు అందించే కోర్సులకు రాష్ట్ర ఉన్నత విద్యామండలి వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. 2025-26 విద్యా సంవత్సరానికి ఈ డ్యూయల్ మేజర్ విధానానికి మారనున్న డిగ్రీ కోర్సులకు విద్యార్థులను ప్రోత్సహించాలని ఆయన ప్రిన్సిపాళ్లను కోరారు.

బాధితులకు న్యాయం చేయండి



ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఎస్పీ విక్రాంత్ పాటిల్

కర్నూలు క్రైం, జూన్ 2 (ఆంధ్ర జ్యోతి): ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు వచ్చే బాధితులకు సత్వరమే న్యాయం చేయాలని అధికారులను ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశించారు. సోమవారం ఎస్పీ క్యాంపు కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నిర్వహించారు. ఎస్పీ ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను స్వీకరించారు. మొత్తం 83 ఫిర్యాదులు వచ్చినట్లు ఎస్పీ తెలిపారు. ఏఎస్పీ అడ్మిన్ హుశేన్‌పీరా, సీఐలు పాల్గొన్నారు.

ఉద్యోగాలు ఇప్పిస్తామని...

కర్నూలులో ఇంటింటి సర్వే చేయించే ఉద్యోగాలు ఇప్పిస్తామని నెలకు రూ.26వేలు జీతం, అని చెప్పి రవి, ధనుంజయ్ తమ ఇద్దరి నుంచి రూ.3లక్షలు తీసుకుని మోసం చేశారని సీతారామ్‌నగర్ చెందిన టి.గురు, పవన్, భరత్, గురు కిషోర్ వర్మ ఫిర్యాదు చేశారు. ఇంటర్ చదివిన తమ అమ్మాయికి, అబ్బాయికి కర్నూలు కలెక్టరేట్‌లో ఉద్యోగాలు ఇప్పిస్తామని ఫరూక్ అనే వ్యక్తి రూ.2.26 లక్షలు తీసుకుని మోసగించాడని అరుంధతినగర్‌కు చెందిన డి. ఉమాబాయి ఫిర్యాదు చేశారు. కెనడాలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి హైదరాబాదు చెందిన అభిలాష్ రూ.7 లక్షలు తీసుకుని మోసం చేశారని బుధవారపేటకు చెందిన అభిలేష్ ఫిర్యాదు చేశారు.

కేంద్ర మంత్రిని కలిసిన ఎంపీ


కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడుతో మాట్లాడుతున్న ఎంపీ నాగరాజు

కర్నూలు అర్బన్, జూన్ 2(ఆంధ్రజ్యోతి): కేంద్ర పౌరసరఫరాల శాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడుని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు మర్యాదపూర్వకంగా కలిశారు. సోమవారం ఢిల్లీలోని మంత్రి కార్యాలయంలో ఆయనను కలిసి కర్నూలు నుంచి విజయవాడకు విమాన సర్వీసులను అందుబాటులోకి తీసుకు వచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా విమాన సర్వీసులపై చర్చించారు. అనంతరం ఓర్వకల్లు వద్ద డ్రోన్ల తయారీ పరిశ్రమను త్వరగా ప్రారంభించాలని మంత్రి రామ్మోహన్‌నాయుడుకి ఎంపీ వినతిపత్రం అందించారు.

హృద్రోగురాలికి అరుదైన చికిత్స

● ప్రాణాలు కాపాడిన వైద్యులు



మాట్లాడుతున్న అమీలియో హాస్పిటల్ ఎండీ డాక్టర్ లక్ష్మిప్రసాద్

కర్నూలు హాస్పిటల్, జూన్ 2 (ఆంధ్రజ్యోతి): పదేళ్లుగా గుండె నొప్పితో బాధపడుతున్న ఓ మహిళకు ఎనిమిది గంటలు శ్రమించి వైద్యులు శస్త్ర చికిత్స చేసి ఆమె ప్రాణాలు కాపాడారు. సోమవారం నగరంలోని అమీలియో హాస్పిటల్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హాస్పిటల్ ఎండీ డాక్టర్ లక్ష్మిప్రసాద్ చాపేతో కలిసి కార్డియో థోరాసిక్ వ్యాస్కులర్ సర్జన్ డా.బావాజీ కొండూరి వివరాలు వెల్లడించారు. దేవన కొండ మండలం పి.కౌలుట్లమ్మ అనే మహిళ పదేళ్లుగా గుండె నొప్పితో బాధపడుతోంది. కర్నూలు జిల్లాలోని పలు హాస్పిటల్‌లో సంప్రదించినా ఫలితం లేకపోయింది. క్రిటికల్ కేసు కావడంతో ఆపరేషన్ చేసేందుకు ఏ హాస్పిటల్ ముందుకు రాలేదు. కౌలుట్లమ్మ బంధువులు నెల రోజుల క్రితం అమీలియో ఆసుపత్రిని ఆశ్రయించారు. క్రానిక్ రుమాటిక్‌హార్ట్ వ్యాధితో మహిళ బాధపడు తుందని వైద్యులు గుర్తించారు. ఒక్కొక్కటిగా గుండె వాల్స్ మూసుకు పోతున్నాయని, వ్యాధి తీవ్రత, చికిత్స విధానం, అందులో ఉండే ప్రమాదాన్ని క్షుణ్ణంగా వివరించినట్టు కార్డియో థోరాసిక్ వ్యాస్కులర్ సర్జర్ డా.బావాజీ కొండూరి తెలిపారు. గత నెల 25వ తేదీన 8గంటల పాటు ఆపరేషన్ చేసి కార్డియో పల్మనరీ బైపాస్ (సీపీబీ) చేసిన తర్వాత గుండెకు మూడు వాల్స్ కృత్రిమంగా అమర్చినట్లు స్పష్టం చేశారు. ఇందుకు అనస్థీషియా డా.అనిల్ కుమార్, సిబ్బంది ప్రోత్సాహంతో క్రిటికల్ కేసును ఛేదించినట్లు ఆయన తెలిపారు.

పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో డీఎస్సీ మాక్ టెస్టు

కర్నూలు ఎడ్యుకేషన్, జూన్ 2(ఆంధ్రజ్యోతి): కర్నూలు టౌన్ మోడల్ ఉన్నత పాఠశాలలో సోమవారం పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో డీఎస్సీ మాక్ టెస్టు నిర్వహించారు. ప్రశ్నాపత్రాన్ని పీఆర్‌టీయూ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంటు కరుణానిధి మూర్తి, జిల్లా అధ్యక్షుడు ఎన్‌వీ కృష్ణారెడ్డి విడుదల చేశారు. కార్యక్రమంలో సైకిలజిస్టు నిపుణుడు ప్రసాద్, పీఆర్‌టీయూ నాయకులు రవిప్రకాష్, రాష్ట్ర కౌన్సిలర్లు బాబురావు, సుదర్శన్, మల్లయ్య, వీరారెడ్డి, శ్రీనివాసరెడ్డి, లక్ష్మీనారాయణ, మల్లయ్య శ్రీనివాసులు, నాగన్న పాల్గొన్నారు.

హౌసింగ్ బోర్డు కాలనీలో కరెంటు కట్

కల్లూరు, జూన్ 2 (ఆంధ్రజ్యోతి): స్థానిక బీ.క్యాంపు సబ్ స్టేషన్ పరిధిలోని హౌసింగ్ బోర్డు కాలనీలో కరెంటు లేక ప్రజలు అవస్థలు పడ్డారు. సోమవారం సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు కరెంటు రాలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. గత కొన్ని నెలలుగా కరెంటు సమస్య తీవ్రంగా ఉందని, విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లినా పరిష్కారం కావడం లేదని ప్రజలు తెలుపుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు.

క్షయవ్యాధిపై అప్రమత్తంగా ఉండాలి

కల్లూరు, జూన్ 2(ఆంధ్రజ్యోతి): క్షయవ్యాధిపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా అదనపు వైద్య ఆరోగ్యశాఖ, క్షయ లెప్రసీ, ఎయిడ్స్ అధికారి డాక్టర్ ఎల్.భాస్కర్ సూచించారు. సోమవారం జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమంలో భాగంగా టీబీ.ముక్త్ భారత్ అభియాన్-ఇంటెన్సిఫైడ్ టీబీ క్యాంపెయినింగ్ కల్లూరు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలోని ఎ.గోకులపాడులో ఆయన పాల్గొని క్షయ వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డాక్టర్ మనోజ్‌కుమార్, కే.సురే ష్‌బాబు సిబ్బంది పాల్గొన్నారు.

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరికి తీవ్రగాయాలు

ఓర్వకల్లు, జూన్ 2(ఆంధ్రజ్యోతి): మండలంలోని కర్నూలు, చిత్తూరు జాతీయ రహదారి-40పై కాల్వబుగ్గ కాకతీయ రెసిడెన్షియల్ స్కూల్ ఎదురుగా సోమవారం జరిగిన వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. బేతంచెర్ల పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న హెడ్ కానిస్టేబుల్ రామచంద్రగౌడు ద్విచక్ర వాహనంపై కర్నూలు నుంచి కోవెలకుంట్లకు వెళ్తుండగా.. కాల్వబుగ్గ రహదారిపై వాహనం ఢీకొనడంతో తీవ్ర గాయాలయ్యాయి. ఆయనను చికిత్స నిమిత్తం టోల్‌గేటు అంబులెన్సులో కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అదేవిధంగా ఓర్వకల్లు గ్రామానికి చెందిన విద్యార్థి కృషి పాణ్యం మండలం ఆర్ జీఎం ఇంజనీరింగ్ కళాశాలలో తరగతులు ముగించుకుని ద్విచక్ర వాహనంపై ఓర్వకల్లు వస్తుండగా.. హుశే నాపురం గ్రామ సమీపంలోని కాకతీయ రెసిడెన్షియల్ స్కూల్ ఎదు రుగా ముందుగా వెళ్తున్న ద్విచక్ర వాహనాన్ని వెనుక వైపు నుంచి మరో బైక్ ఢీకొనడంతో విద్యార్థికి తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం 108లో కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ప్రైవేటు ఆస్పత్రులపై చర్యలు తీసుకోవాలి

● ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కలెక్టర్‌కు డీవైఎఫ్ఐ నాయకుల వినతి


కలెక్టర్‌కు వినతి పత్రం ఇస్తున్న డీవైఎఫ్ఐ నాయకులు

కర్నూలు కలెక్టరేట్, జూన్ 2(ఆంధ్రజ్యోతి): ఆరోగ్యశ్రీ రోగుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్న ప్రైవేటు ఆస్పత్రులపై చర్యలు తీసుకోవా లని సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రాఘవేంద్ర, నాగేష్, జిల్లా ఉపాధ్యక్షుడు అబ్దుల్లా, మండల కార్యదర్శి ప్రకాష్, సహాయ కార్యదర్శి హరికిషన్ రెడ్డి కలెక్టర్ రంజిత్‌బాషాకు వినతిపత్రం అందజేశారు. కొన్ని ప్రైవేటు ఆసుపత్రుల్లో హార్ట్, ఆర్థో సర్జరీల కోసం జాయిన్ అయినా ఆరోగ్యశ్రీ రోగుల నుంచి కనీసం రూ.10వేలు నుంచి రూ.80వేల వరకు డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు.

● జిల్లాలో ఉన్న ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలల ఫీజుల దోపిడీపై విచారణ జరిపించాలని రిపబ్లికన్ స్టూడెంట్ ఫెడరేషన్ (ఆర్ఎస్ఎఫ్) జిల్లా కార్యదర్శి మహేష్ కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. వసతులు లేని ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల పర్మిషన్ రద్దు చేయాలని కోరారు. నగర అధ్యక్షుడు మధు, రాజేష్, కిరణ్ ఉన్నారు.

● పొగాకు పంటను కంపెనీ వారు కొనుగోలు చేయాలని కర్నూలు జిల్లా క్రిష్ణగిరి మండలం రామకృష్ణాపురం గ్రామానికి చెందిన రైతులు మధు, మారన్న, జగదీష్, రాజు కలెక్టర్‌ను కోరారు. ఐటీసీ కంపెనీ వారు పొగాకు పంట వేయమని చెప్పాడంతో పంట వేశామని, బార్లీ రకం పొగాకు కొంత కంపెనీ వారు కొనుగోలు చేశారని, మిగిలిన పొగాకును కొనాలని కోరితే కొనడం లేదని వాపోయారు.

● దిన్నెదేవరపాడు వెంకటేశ్వర గ్రూప్ నివాస సముదాయాలకు 2022 నుంచి కుడా అప్రూవల్ లేకుండా విక్రయాలు జరిపిందని, మమ్మల్ని లేవుట్ యజమాన్యాలు మోసగించాయని, వారిపై కలెక్టర్ చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరారు.

సూపర్‌సిక్స్ హామీలను అమలు చేయాలి: సీపీఐ


తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న సీపీఐ నాయకులు

కర్నూలు రూరల్, జూన్ 2(ఆంధ్రజ్యోతి): ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేయాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మునెప్ప ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం సీపీఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు కర్నూలు అర్బన్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆ పార్టీ నగర సమితి ఆధ్వర్యంలో ప్రజలతో కలిసి ధర్నా చేశారు. కార్యక్రమానికి సీపీఐ నగర కార్యవర్గ సభ్యుడు బీసన్న అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి మునెప్ప పాల్గొని మాట్లాడారు. పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్ల ఇళ్ల స్థలాలతోపాటు నిర్మాణం కోసం రూ.5లక్షలు ఇస్తామన్న హామీని అమలు చేయాలన్నారు. అనంతరం అర్బన్ తహసీల్దార్ వెంకటలక్ష్మికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సీపీఐ నగర సహాయ కార్యదర్శి చంద్రశేఖర్, మహిళ సమైక్య నాయకురాలు గిడ్డమ్మ, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి నాగరాజు, నగర కార్యవర్గ సభ్యులు ఈశ్వర్, నల్లన్న పాల్గొన్నారు.

కల్లూరు: ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎన్.లెనిన్‌బాబు డిమాండ్ చేశారు. సోమవారం సీపీఐ నగర సహాయ కార్యదర్శి దంభోళం శ్రీనివాసరావు అధ్యక్షతన రామ చంద్రా నగర్ నుంచి కల్లూరు తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి, అనంతరం అక్కడ ధర్నా నిర్వహించారు. లెనిన్‌బాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నిరుపేదలకు పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్ల ఇళ్ల స్థలాలతోపాటు నిర్మాణం కోసం రూ.5లక్షలు ఇస్తామన్న హామీని అమలు చేయాలన్నారు. అనంతరం డిప్యూటీ తహసీల్దారు శివరామ్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో అన్వర్, రామాంజనేయులు, పుల్లన్న, మధు, కృష్ణ పాల్గొన్నారు.

ఘనంగా తిక్కారెడ్డి జన్మదిన వేడుకలు



టీడీపీ జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డికి కేక్ తినిపిస్తున్న మాజీ మంత్రి కేఈ ప్రభాకర్

కర్నూలు అర్బన్, జూన్ 2(ఆంధ్రజ్యోతి): జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ అధ్యక్షుడు తిక్కారెడ్డి జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. టీడీపీ శ్రేణులు కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో మాజీ మంత్రి కేఈ ప్రభాకర్, కుడా ఛైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, ఎమ్మెల్యేలు జయనాగేశ్వరరెడ్డి, కేఈ శ్యాం బాబు, బి.దస్తగిరి, నియోజకవర్గాల ఇన్‌చార్జిలు మీనాక్షి నాయుడు, వీరభద్ర గౌడ్, రాఘవేంద్ర రెడ్డి, డీసీసీబీ ఛైర్మన్ డి.విష్ణువర్ధన్‌రెడ్డి, డీసీఎంఎస్ ఛైర్మన్ వై.నాగేశ్వరరావు యాదవ్, రాష్ట్ర కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర, వహిద్‌లు హాజరయ్యారు. పార్టీ నాయకులు తిక్కారెడ్డికి శాలువ కప్పి, పూలమాలలతో సత్కరించారు. కార్యక్రమంలో కార్పొరే టర్ పద్మలతారెడ్డి, ధరూర్ జేమ్స్, పోతురాజు రవికుమార్, సత్రం రామకృష్ణుడు, పుల్లయ్య చౌదరి పాల్గొన్నారు.

కర్నూలు రూరల్: టీడీపీ జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి జన్మదిన వేడుకలు ఆ పార్టీ కార్యకర్తలు, అభిమానులు సోమవారం ఘనంగా నిర్వహించారు. కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి జిల్లా పార్టీ కార్యాలయంలో తిక్కారెడ్డిని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తిక్కారెడ్డిని శాలువతో సత్కరించారు. తిక్కారెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన వారిలో టీడీపీ నాయకులు బొగ్గుల శంకరయ్య, బొగ్గుల భాస్కర్, సూదిరెడ్డిపల్లె నారాయణ ఉన్నారు.

జేఈఈ ఫలితాల్లో 'నారాయణ' ప్రతిభ


ప్రతిభ కనబరిచిన విద్యార్థులతో డీజీఎం గోవర్ధన్ రెడ్డి

కర్నూలు ఎడ్యుకేషన్, జూన్ 2(ఆంధ్రజ్యోతి): జేఈఈ-అడ్వాన్స్‌డ్ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో కర్నూలు నారాయణ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. కే.జీవన్ కుమార్ ఆలిండియా స్థాయిలో ఓపెన్ కేటగిరిలో 889వ ర్యాంకును, కేటగిరిలో 143వ ర్యాంకును సాధించారు. అలాగే టి.మిథున్ సాయికుమార్ ఆలిండియా స్థాయిలో 6015వ ర్యాం కును, కేటగిరి స్థాయిలో 1221వ ర్యాంకు, సి.జశ్వంత్ నాయక్ ఆలిం డియా స్థాయిలో 1941వ ర్యాంకు, కేటగిరిలో 174వ ర్యాంకును సాధిం చారు. అలాగే ఎ.మణిదీప్ కేటగిరి స్థాయిలో 817, సాయి మానస్ గౌడు 2893, చరణ్ కుమార్ 3433, వై.సాహిత్ 3364 ర్యాంకును సాధించారు. 500లోపు ర్యాంకులు ఇద్దరు, 2000లోపు 9 మంది ర్యాంకులు సాధించారు. ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను అందుకు సహకరించిన అధ్యాపకులను డీజీఎం గోవర్ధన్‌రెడ్డి అభినం దించారు. కార్యక్రమంలో డీన్ వేణుగోపాల్ రెడ్డి, ప్రిన్సిపాల్ విజయ మోహన్, వెంకట్రాముడు, అధ్యాపకులు పాల్గొన్నారు.

శ్రీచైతన్య కళాశాల విద్యార్థులు..


ప్రతిభ కనబర్చిన విద్యార్థులు

కర్నూలు ఎడ్యుకేషన్, జూన్ 2(ఆంధ్రజ్యోతి): జేఈఈ-అడ్వాన్స్‌డ్ పరీక్షా పలితాల్లో శ్రీచైతన్య కర్నూలు కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. వివిధ కేటగిరిల్లో ఎస్.మేఘన 964వ ర్యాంకు, ఆర్. ఉపేంద్ర రెడ్డి 1841, పి.అభిషేక్ నాయక్ 2048వ ర్యాంకు, జి.దీప్తి 2882వ ర్యాంకు, జోయల్ అభినయ్ 4176, ఎం.జీవన్ కుమార్ 5714, సీ.సాయి ఐశ్వర్య 6397, కే.లక్ష్మి 8294, పి.వెంకట విశాల్ 9741, నోవినేష్‌నాథ్ 1069, మోక్షిత్‌సాయి 10343 ర్యాంకులు సాధించినట్లు శ్రీచైతన్య కళాశాల ఏజీఎం మురళీకృష్ణ తెలిపారు. సోమవారం కళాశాలలో జరిగిన అభినందన సభలో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను అందుకు కృషి చేసిన ఉపాధ్యాయులను ఏజీఎం మురళీకృష్ణ అభినందించారు. కార్యక్రమంలో డీన్స్ సరళ, బాలాజీ, అధ్యాపకులు పాల్గొన్నారు.

శివాజీ సర్కిల్ అభివృద్ధికి కృషి: ఎమ్మెల్యే

కర్నూలు కల్చరల్, జూన్ 2(ఆంధ్రజ్యోతి): నగరంలోని ఉల్చాల రోడ్డులోని ఛత్రపతి శివాజీ సర్కిల్ అభివృద్ధికి కృషి చేస్తానని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి అన్నారు. 'వై జంక్షన్'ను 'ఛత్రపతి శివాజీ మహారాజ్ సర్కిల్'గా మున్సిపల్ కౌన్సిల్ ద్వారా నామకరణం చేయడం పట్ల మరాఠా సేవా సమితి, హిందూ ధర్మరక్షకులు, ధార్మిక సంస్థల ప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తూ సోమవారం ఎమ్మెల్యేకు వినతి పత్రం, శివాజీ మహారాజ్ చిత్రపటాన్ని అందజేశారు. కార్యక్ర మంలో వీహెచ్‌పీ రాష్ట్ర నాయకుడు తూముకుంట ప్రతాపరెడ్డి, బజరంగ్ దళ్, మరాఠా సేవా సమితి ప్రతినిధులు పాల్గొన్నారు.

సారా స్థావరాలపై దాడులు

కర్నూలు, అర్బన్, జూన్ 2(ఆంధ్రజ్యోతి): నగరంలోని బంగారు పేటలో నాటుసారా తయారీపై ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ విస్తృత దాడులు చేసింది. సోమవారం సాయంత్రం నాటు సారాకు ఉప యోగించే 11 వందల లీటర్ల బెల్లం ఊట, 110 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకున్నారు. చాకలి రాధ, నీలి షికారి రుక్మిణి, నీలి షికారి సుగుణలను అరెస్టు చేసి కేసు నమోదు చేశామని సీఐ చంద్రహాస్ తెలిపారు. అంతకముందు గుమితం తండాలోని నాటు సారా స్థావరాలపై దాడులు చేసి నాటుసారాకు ఉపయోగించే బెల్లం ఊట ను ధ్వంసం చేశామని తెలిపారు. ఈ దాడుల్లో సీఐ కృష్ణ ఎస్ఐ మధుసూదన్, ఇంద్రకిరణ్ తేజ పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు


ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న కమిషనర్ రవీంద్రబాబు

కర్నూలు అర్బన్, జూన్ 2(ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని అధికారులను కార్పొరేషన్ కమిషనర్ ఎస్.రవీంద్రబాబు ఆదేశించారు. సోమవారం కార్పొరేషన్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. కమిషనర్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవీ కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి, మేనేజర్ చిన్న రాముడు, ప్రజా ఆరోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

'కంపెనీపై చర్యలు తీసుకోవాలి'

కర్నూలు కలెక్టరేట్, జూన్ 2(ఆంధ్రజ్యోతి): తుగ్గలి మండలంలో ఉన్న జియో మైసూరు కంపెనీపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం జిల్లా బీజేపీ బృందం జాయింట్ కలెక్టర్ బి.నవ్యకు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తుగ్గలి మండలం జొన్నగిరిలో బంగారు గనుల నిక్షేపాలను వెలికితీసేందుకు జియో మైసూరు కంపెనీ ఫ్యాక్టరీ ఏర్పా టు చేసిందన్నారు. అయితే పరిశ్రమ కోసం భూములు కోల్పోయిన వారికి ఉపాధి అవకాశాలు చూపించకుండా స్థానికుతరులకు ఉద్యోగాలు ఇస్తున్నారని, మైనింగ్‌తో భూగర్భ జలాలు కలుషితమై అక్కడ ఉన్న బోరుబావులు నుంచి నీరుతోపాటు ఆయిల్ కూడా రావడం వల్ల పండ్లతోటలు పూర్తిగా దెబ్బతింటున్నాయన్నారు. కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు హేమసుందర్ రెడ్డి, సోమశేఖర్ రెడ్డి, బీజేపీ అధికార ప్రతినిధి పీటీ సాయిప్రదీప్ పాల్గొన్నారు.

క్లబ్‌ఫూట్ వ్యాధి సాధారణ వైకల్యం

జీజీహెచ్ ఇన్‌చార్జి సూపరింటెండెంట్ శ్రీరాములు

కర్నూలు హాస్పిటల్, జూన్ 2(ఆంధ్రజ్యోతి): క్లబ్‌ఫూట్ వ్యాధి పుట్టుకతో వచ్చే లోపం వల్ల వస్తుందని, ఇది అత్యంత సాధారణ వైకల్యమని కర్నూలు జీజీహెచ్ ఇన్‌చార్జి సూపరింటెండెంట్ డి.శ్రీరాములు అన్నారు. సోమవారం కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల పీడీయాట్రిక్ విభాగంలోని డైప్ కేంద్రంలో ఆర్‌బీఎస్‌కే ఆధ్వర్యంలో క్లబ్ ఫూట్‌పై అవగాహన సదస్సు జరిగింది. ఇన్‌చార్జి సూపరింటెండెంట్ మాట్లాడుతూ వంకర పాదాలపై పిల్లల పెరుగు దల విషయంలో తల్లిదండ్రులు శ్రద్ధ అవసరమన్నారు. ఆర్థోపెడిక్ హెచ్‌వోడీ డాక్టర్ కె.శ్రీనివాసులు మాట్లాడుతూ చిన్న పిల్లల్లో వచ్చే సమస్యలపై తల్లిదండ్రులకు అవగాహన లేకపోవడం చికిత్స జాప్యం జరగడంతో వారి విలువైన బాల్యాన్ని ఆనందంతో గడపలేకపోతు న్నారని అన్నారు. అనంతరం ఆర్‌బీఎస్‌కే జిల్లా అధికారి డాక్టర్ ఎన్.మహేశ్వర ప్రసాద్, ఇన్‌చార్జి ఎన్‌సీడీ అధికారి డా.శైలేష్ మాట్లాడారు. జిల్లాలోని క్యూర్ ఇంటర్నేషనల్ ట్రస్టు వంకర పాదాలకు ఉచితంగా అందించి వారికి బూట్లు కూడా ఉచితంగా అందజేస్తారన్నారు. కర్నూలు హెల్ప్‌లైన్ క్యూర్ ఇండియా కౌన్సిలర్ రేష్మా 8800015588, ఏపీ హెల్ప్ లైన్ 8800020503కు ఫోన్ చేసి సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో పీడీయాట్రిక్ వైద్యులు డా.ఆనంద్ ప్రకాష్, డా.సృజన, డైస్ మేనేజర్ ఇర్ఫాన్, ఫ్లోరోసిస్ కన్సల్టెంట్ సుధాకర్, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

యోగాంధ్రను విజయవంతం చేయండి


రాక్‌గార్డెన్‌లో స్థలాన్ని యంత్రంతో చదును చేయిస్తున్న అధికారులు

ఓర్వకల్లు, జూన్ 2(ఆంధ్రజ్యోతి): జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో రాక్‌గార్డెన్‌లో మంగళవారం చేపట్టే యోగాంధ్ర క్యాంపెయిన్‌ను విజయవంతం చేయాలని ఎంపీడీవో శ్రీనివాసులు, తహసీల్దార్ విద్యాసాగర్ అన్నారు. సోమవారం మండలంలోని రాక్‌గార్డెన్ రాతి వనాల మధ్య ఏర్పాటు చేస్తున్న యోగా స్థలాన్ని వారు ట్రాక్టర్ సాయంతో చదును చేయించారు. మంగళవారం నిర్వహించే యోగాంధ్ర కార్యక్రమానికి ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, కలెక్టర్ రంజిత్ బాషా, జాయింట్ కలెక్టర్ బి.నవ్యతోపాటు జిల్లా స్థాయి అధికారులు హాజరు అవుతున్నారని తెలిపారు. పొదుపు సంఘాల మహిళలు, రైతులు, విద్యార్థులు, అంగన్‌వాడీలు, సచివాలయ సిబ్బంది పెద్దఎత్తున తర లివచ్చి యోగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. కార్యక్ర మంలో పున్నమి రెస్టారెంటు యూనిట్ మేనేజర్ జీవన్, వీఆర్వోలు పాల్గొన్నారు.

యోగాంధ్రలో భాగస్వాములు కావాలి: కమిషనర్

కర్నూలు అర్బన్: యోగాంధ్రలో అందరూ భాగస్వాములు కావాలని కార్పొరేషన్ కమిషనర్ ఎస్.రవీంద్రబాబు అన్నారు. సోమవారం దామోదరం సంజీవయ్య స్మారక మున్సిపల్ పాఠశాల మైదానంలో మెప్మా విభాగంలో పొదుపు సంఘాల మహి ళలకు యోగంధ్ర చైతన్య ముగ్గుల పోటీలు నిర్వహించారు. ప్రథమ విజేతగా జె.స్వప్న, ద్వితీయ విజేతగా ఎస్ రాజజేశ్వరి, తృతీయ విజేతగా జి.భవన గెలుపొందగా వారికి కమిషనర్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో టీపీఆర్‌ఓ వెంకటలక్ష్మి, టౌన్ మెప్మా ప్రాజెక్టు మిషన్ అధికారి భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

జీజీహెచ్‌లో రెండో గేటు ప్రారంభం


రెండో ఇన్‌గేట్‌ను ప్రారంభిస్తున్న ఇన్‌చార్జి సూపరింటెండెంట్ శ్రీరాములు

కర్నూలు హాస్పిటల్, జూన్ 2(ఆంధ్రజ్యోతి): కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలోని రెండు ప్రధాన ద్వారం (ఇన్‌గేటు)ను ఇన్‌చార్జి సూపరింటెండెంట్ డి.శ్రీరాములు సోమవారం ప్రారంభించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు ట్రాఫిక్ అంతరాయం కలగకుండా రెండు గేట్లను ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. ఈ రెండు గేట్ల వద్ద వాహనాలు, ఆటోలు నిలపకుండా సెక్యూరిటీ గార్డులు సక్రమంగా విధులు నిర్వహించాలన్నారు. రోగుల బంధువులు ఆసుపత్రిలో ఎక్కడపడితే వాహనాలు పార్కింగ్ పెట్టకుండా చర్యలు తీసుకోవా లని సెక్యూరిటీ సిబ్బందిని ఆదేశించారు. అనంతరం మధ్యాహ్నం 12 గంటల వరకు ఇన్‌గేటు వద్ద సీఎస్ఆర్ఎంవో డాక్టర్ బి.వెంకటేశ్వర రావు వాహనాల రద్దీ, ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టారు.

సమస్యలు పరిష్కరించాలి

కర్నూలు ఎడ్యుకేషన్, జూన్ 2(ఆంధ్రజ్యోతి): జిల్లాలోని సాంఘిక సంక్షేమ హాస్టళ్లల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని సోమవారం సాంఘిక సంక్షేమ శాఖ కార్యాలయంలో సూపరింటెండెంట్ శివారెడ్డికి ఏఐఎస్ఎఫ్ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు సోమన్న మాట్లాడుతూ హాస్టళ్లల్లో చదువుతున్న విద్యార్థులకు తాగునీరు, ఫ్యాన్లు, లైట్లు సమకూర్చాలన్నారు. నాయకులు అబీద్, కృష్ణ, మను పాల్గొన్నారు.

వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలి


మాట్లాడుతున్న వాల్మీకి సంఘం నాయకులు

కర్నూలు అర్బన్/ కలెక్టరేట్, జూన్ 2 (ఆంధ్రజ్యోతి): వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని ఆ సంఘం నాయకుడు, హైకోర్టు సీనియర్ న్యాయవాది సూర్యనారాయణ కుబేరస్వామి డిమాండ్ చేశారు. సోమవారం నగరంలోని వాల్మీకి సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నాయకులు తలారి క్రిష్ణ, బేతం కృష్ణుడు, పెద్దయ్యలతో కలిసి ఆయన మాట్లాడారు. వాల్మీకి సామాజిక వర్గం బలంతో పదవులు పొందిన ఎమ్మెల్సీ బీటీ నాయుడు, ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి, రాయదుర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు, గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీ నారాయణలు ఎస్టీ రిజర్వేషన్‌పై ఎన్‌డీఏ కూటమిపై ఒత్తిడి పెంచడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి కేవలం ప్రక టనలు ఇవ్వడం మాని, కేంద్ర ప్రభుత్వంతో చర్చించి, కేంద్ర ఎస్టీ కమిషన్ దగ్గర పెండింగ్‌లో ఉన్న ఎస్టీ ఫైలును కదిలించి ప్రధాని మోదీతో చర్చించి ఎస్టీ రిజర్వేషన్ సాధించాలని డిమాండ్ చేశారు. విష్ణు, హరిప్రసాద్, రామానాయుడు పాల్గొన్నారు.

విద్యార్థులు శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంచుకోవాలి

కర్నూలు కల్చరల్, జూన్ 2(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంచుకోవాలని లైబ్రేరియన్లు ఎస్.బాషా, వజ్రాల గోవింద రెడ్డి అన్నారు. పాతనగరంలోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో కొనసాగుతున్న బాలల వేసవి పునశ్చరణ తరగతుల్లో సోమవారం వివిధ అంశాల్లో విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. విద్యార్థులు ప్రతి విషయాన్ని శాస్త్రీయ దృష్టితో, శాస్త్రీయ కోణంలో పరిశీలించాలని వారు తెలిపారు. ఇందులో భాగంగా విశ్రాంత ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. నాగరాజు ఆంగ్లబోధన, జీకేపై క్విజ్ నిర్వహించారు. యోగా బోధకులు వెంకటేశ్వర్లు, బి.హాసిని విద్యార్థులతో యోగాభ్యాసాలు వేయించారు. అనంతరం విద్యార్థులతో పుస్తక పఠనం, పంచతంత్ర కథలు, నీతి కథలు బోధించారు. వేసవి పునశ్చరణ తరగతులను ఉప గ్రంథాలయ అధికారి వి.పెద్దక్క పర్యవేక్షించారు.

డీలర్లపై ఫిర్యాదు వస్తే చర్యలు

ఆదోని రూరల్, జూన్ 2 ఆంధ్రజ్యోతి): చౌక దుకాణాల డీలర్లపై ఫిర్యాదు వస్తే చర్యలు తప్పవని జిల్లా వినియోగదారుల రక్షణ మండలి, విజిలెన్స్ కమిటీ సభ్యుడు ఈషాబాషా అన్నారు. సోమవారం మాట్లాడుతూ నెలలో 1 నుంచి 15వ తేదీ వరకు రేషన్ పంపిణీ చేయాలని, 65ఏళ్లపైబడిన వారు, దివ్యాంగులకు ఇంటి వద్దకే అందించాలని సూచించారు.


ఈషా బాషా

ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోపాలి


దేవనకొండ బస్టాండ్ వద్ద నాయకుల ప్రదర్శన

దేవనకొండ, జూన్ 2 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోపాలని సీపీఎం, సీపీఐ, వైసీపీ నాయకులు కోరారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయం నుంచి బస్టాండ్ వరకు సమైక్యత ర్యాలీ నిర్వహించారు. కుల, మతాలకతీతంగా ఉగ్రవా దంపై దేశం పోరాడాలని పిలుపు నిచ్చారు. సీపీఎం, సీపీఐ జిల్లా నాయకులు వీరశేఖర్, మద్దిలేటిశెట్టి, జెడ్పీటీసీ సభ్యుడు రామకృష్ణ, సీపీఐ కార్యదర్శి నర్సారావ్, యూసుప్ బాషా, ఆశోక్ ఉన్నారు.

ఫిట్‌నెస్ లేని స్కూల్ బస్సులను గుర్తించాలి


ఎంవీఐ శిశిరదీప్తికి వినతిపత్రం ఇస్తున్న నాయకులు

ఆదోని అగ్రికల్చర్, జూన్ 2 (ఆంధ్రజ్యోతి): పాఠశాలలు పునః ప్రారంభమయ్యేలోపు ఫిట్‌నెస్ లేని ప్రైవేటు స్కూల్ బస్సులను గుర్తించి చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు, పట్టణ అధ్యక్షుడు శశిధర్ డిమాండ్ చేశారు. సోమవారం మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ శిశిరదీప్తికి వినతిపత్రం అందజేశారు. డివిజన్‌లోని కార్పొరేట్, ప్రైవేటు విద్యాసంస్థలకు చెందిన చాలా బస్సులు ఫిట్‌నెస్ లేకున్నా అలాగే నడుపుతూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారన్నారు. బస్సు డ్రైవర్‌తో పాటు క్లీనర్ కూడా ఉండేలా చూడాలన్నారు. నాయకులు గణేష్, సంజయ్, కార్తీక్, జగన్, మహేష్ పాల్గొన్నారు.

'ప్రకృతి' ఉత్పత్తులతో ఆరోగ్యం


ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను పరిశీలిస్తున్న తహసీల్దార్

మద్దికెర, జూన్ 2 (ఆంధ్రజ్యోతి): ప్రకృతి వ్యవసాయం ఉత్పత్తులతో ఆరోగ్యం వస్తుందని తహసీల్దార్ హుశేన్ సాహెబ్, ఏవో రవి అన్నారు. సోమవారం కార్యాలయం వద్ద కూరగాయలు, ఆకుకూరల స్టాల్స్‌ను పరిశీలించారు. క్రిమిసంహారక మందులు వాడకుండా పండించిన కూరగాయలు వాడితే మేలన్నారు. మండలంలో 200 ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయం చేస్తున్నారన్నారు. కో ఆర్డినేటర్ భీమరాజు ఉన్నారు.

అక్రమ రవాణాపై కఠిన చర్యలు


శిరుగుప్ప చెక్‌పోస్టు వద్ద తనిఖీ చేస్తున్న అధికారులు

ఆదోని రూరల్, జూన్ 2 ఆంధ్రజ్యోతి): ఇతర రాష్ట్రాలకు అక్రమంగా ఎరువులను రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని ఏడీఏ బాలవర్ధిరాజు, ఏవో ఆశోక్ కుమార్‌రెడ్డి, డీటీ పెద్దయ్య హెచ్చరించారు. అధికారుల ఆదేశాల మేరకు పోలీసులతో కలిసి సోమవారం శిరుగుప్ప చెక్‌పోస్టులో వాహనాలను తనిఖీ చేశారు.

భూ సమస్యలను పరిష్కరిస్తాం


తహసీల్దార్ ప్రసాద్‌రాజు

దేవనకొండ, జూన్ 2 (ఆంధ్రజ్యోతి): భూ సమస్యలు ఉన్నవారు ప్రజా పరిష్కార వేదికలో దరఖాస్తు చేస్తే, గడువులోగా పరిష్కరిస్తామని తహసీల్దార్ ప్రసాద్ రాజు అన్నారు. సోమవారం కార్యాలయంలో నిర్వహించిన ప్రజా పరిష్కార వేదికకు 11 దరఖాస్తులు వచ్చాయన్నారు.

బురద దారి



హొళగుంద మండలం నాగరాకన్వి పంచాయతీ పరిధిలోని హన్నూరు రహదారి సరిగా లేక గ్రామస్థులు అవస్థలు పడుతున్నారు. మట్టి రోడ్డు ఉండటంతో చిన్న వర్షం కురిస్తే చాలు రహదారి అంతా బురదమయంగా మారి, నడవడానికి కూడా ఇబ్బంది పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నాగరాకన్వి నుంచి గ్రామాని 3 కి.మీ.ల మేర మట్టి రోడ్డును బీటీ రోడ్డుగా మార్చాలని కోరుతున్నారు. ఈ విషయపై ఏఈ చంద్రను వివరణ కోరగా, హన్నూరు గ్రామానికి రహదారిని నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశామని త్వరలో బీటీ రోడ్డు మంజూరు అవుతుందని అన్నారు. - హొళగుంద

గుంతతో ముప్పు



స్థానిక మెయిన్‌బజారు చర్చి సమీపంలో పైపులైన్ మరమ్మతుల పేరుతో తవ్వారు కాగా మరమ్మతులు చేయకుండానే గుంతను అలాగే వదిలేశారు. ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా, వాహనదారులు, పాదచారులు ప్రమాదాల బారిన పడే అవకాశం ఉంది. గుంత పూడ్చాలని స్థానికులు కోరుతున్నారు. పంచాయతీ కార్యదర్శి శివకుమార్ మరమ్మతులు చేయించి, గుంత పూడుస్తామన్నారు. - మద్దికెర

కొత్త బంగారు లోకం!

- ఇంటర్మీడియట్ తరగతులు ప్రారంభం
- బైపీసీ, ఎంపీసీ గ్రూపులకే డిమాండ్


బాలికల కళాశాలలో విద్యార్థినుల ప్రవేశాలు

ఆదోని అగ్రికల్చర్, జూన్ 2 (ఆంధ్రజ్యోతి): పదో తరగతి పాసైన విద్యార్థులు కొత్త బంగారులోకంలోకి అడుగు పెట్టారు. ఎన్నో ఆశలతో ఇంటర్మీడియట్ కోర్సులో ప్రవేశం పొంది కళాశాలకు వచ్చారు. సోమవారం నుంచి కళాశాలలు పునఃప్రారంభమయ్యాయి. బైపీసీ, ఎంపీసీ, సీఈసీ గ్రూపులుండగా, ప్రధానంగా బైపీసీ, ఎంపీసీ గ్రూపులకే డిమాండ్ ఉంది. పట్టణంలో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల తో పాటు ప్రైవేటు కళాశాలలు 9 ఉన్నాయి. వీటితోపాటు కౌతాళం, హొళగుంద, కోసిగి, ఎమ్మిగనూరు, పత్తికొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యార్థులు ప్రవేశాలు పొందారు.

పరీక్షలు పూర్తికాగానే తరగతులు

టీడీపీ ప్రభుత్వం వచ్చాక పదో తరగతి పరీక్షలు ముగిసిన వెంటనే ఏప్రిల్‌లోనే ఇంటర్మీడియట్ ప్రవేశాలకు అవకాశం కల్పించింది. విద్యార్థుల్లో కొందరు హాల్‌టికెట్లతో కళాశాలలో చేరారు. ఇప్పటికే వీరికి అవసరమైన పాఠ్యపుస్తకాలు సిద్ధం చేశారు. అలాగే మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రభుత్వం తిరిగి ప్రారంభించింది.



దరఖాస్తు చేసుకోండి

పదో తరగతి పాస్ అయిన విద్యార్థినులు ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో చేరేందుకు దరఖాస్తు చేసుకోండి. ఇప్పటికే క్లాసులు ప్రారంభమయ్యాయి. **- సంజన్న, ప్రిన్సిపాల్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, ఆదోని**

జానెడు స్థలం ఇవ్వలేరా?

- సీపీఐ కార్యదర్శి వర్గ సభ్యుడు రామచంద్రయ్య


పత్తికొండలో ధర్నా చేస్తున్న సీపీఐ నాయకులు, కార్యకర్తలు

పత్తికొండ టౌన్, జూన్ 2 (ఆంధ్రజ్యోతి): పేదలకు జానెడు స్థలం ఇవ్వలేరా? అని సీపీఐ కార్యదర్శివర్గ సభ్యుడు రామచంద్రయ్య టీడీపీ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సోమవారం పట్టణంలోని సీఆర్ భవన్ నుంచి నాలుగు స్థంభాల కూడలి వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా చేశారు. రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ ఉందని చెప్పుకుంటూ, ఏడాదవుతున్నా ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు, సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయకపోవడం దారుణమన్నారు. జగన్ ప్రభుత్వం నివాస యోగ్యం కానీ ప్రాంతాల్లో స్థలాలు ఇచ్చి అన్యాయం చేశారని చెప్పిన టీడీపీ నాయకులు తాము అధికారంలోకి వస్తే పట్టణాల్లో 2 సెంట్లు, గ్రామాల్లో 3 సెంట్లు ఇచ్చి, ఇళ్లు నిర్మిస్తామని వాగ్దానాలు చేశారన్నారు. అనంతరం తహసీల్దార్ రమేష్‌కు వినతి పత్రం అందజేశారు. స్పందించిన తహసీల్దార్ స్థలాలు కావాలసిన వారు సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి రాజాసాహేబ్, పట్టణ కార్యదర్శి రామాంజనేయులు, ప్రజా సంఘాల నాయకులు సురేంద్ర కుమార్, కారన్న, గురుదాస్, వంశీ, కారుమంచి, కృష్ణ, ఎంపీటీసీ వీరన్న, సిద్ధలింగప్ప పాల్గొన్నారు.

ఆదోని రూరల్: పేదలందరికి ఇళ్ల స్థలాలను ఇవ్వాలని సీపీఐ నాయకులు అజయ్ బాబు, సుదర్శన్, కల్లుబావి రాజు డిమాండ్ చేశారు. సోమవారం డీటీకి గుండాల నాయక్‌కు వినతిపత్రం అందజేశారు.

ఆలూరు: పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సీపీఐ నాయకుడు భూపేష్ డిమాండ్ చేశారు. సోమవారం ఏఐటీయూసీ తాలూకా కార్యదర్శి వి.రంగన్న అధ్యక్షతన పట్టణంలోని గెస్ట్‌హౌస్ నుంచి ర్యాలీ నిర్వహించి, తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన చేసి, తహసీల్దార్ గోవింద్‌సింగ్‌కు వినతి పత్రం ఇచ్చారు. వి.చంద్రకాంత్‌రెడ్డి, చాపల గోపాల్, సిద్ధలింగ, రాముడు, పొన్నూరువలి, తులసమ్మ పాల్గొన్నారు.

తుగ్గలి: పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సీపీఐ నాయకులు నబీరసూల్, సుల్తాన్ కోరారు. సోమవారం తుగ్గలిలో ర్యాలీ నిర్వహించి తహసీల్దార్ రమాదేవికి వినతి పత్రం అందజేశారు.

సూపర్ సిక్స్‌ను అమలు చేయాలి

వెల్దుర్తి, జూన్ 2(ఆంధ్రజ్యోతి): ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయాలని సీపీఐ కార్యదర్శి కృష్ణ డిమాండ్ చేశారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ చంద్రశేఖర వర్మకు వినతి పత్రం అందజేశారు. ఏసన్న, మాధవస్వామి, రాజు, వెంకటేశ్వర్లు, చిన్నమాదులు, అనిల్ పాల్గొన్నారు.



వినతి పత్రం ఇస్తున్న నాయకులు

యోగాంధ్రలో నమోదు చేసుకోండి

తుగ్గలి, జూన్ 2 (ఆంధ్రజ్యోతి): యోగాంధ్ర యాప్‌లో పేర్లను నమోదు చేసుకోవాలని ఏపీవో హేమసుందర్ సూచించారు. సోమవారం ఉపాధి సిబ్బం దితో మాట్లాడుతూ ప్రధాని మోదీ పిలుపు మేరకు యోగాను సాధన చేయాలన్నారు. ఈసీ రాజశేఖర్, టీఏలు రామకృష్ణ, చంద్ర, అంజి, ఫరీదప్ప తదితరులు ఉన్నారు.

యోగా చేయడం అలవరచుకోవాలి

ఆదోని రూరల్, జూన్ 2 ఆంధ్రజ్యోతి): చిన్నతనం నుంచే యోగా చేయడం అలవరచుకోవాలని ఎంపీడీవో రాజేంద్ర ప్రసాద్, డిప్యూటీ ఎంపీడీవో జనార్ధన్, డీటీ పెద్దయ్య సూచించారు. సోమవారం ఎంపీపీ భవన్‌లో యోగా పోటీలను ప్రారంభించారు.

వసతిగృహాల సమస్యలను పరిష్కరించాలి

- ఏఐఎస్ఎఫ్ నాయకుల వినతి

ఆస్పరి, జూన్ 2 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లోని సమస్యలను పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి శరత్‌కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం తహసీల్దార్ రామేశ్వర్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. వసతి గృహాల్లో ఆహారంతోపాటు, శుద్ధిచేసిన నీటిని అందించాలని కోరారు. ఖాళీగా ఉన్న వార్డెన్, వాచ్‌మెన్, కమాటీ, కుక్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. సుమంత్, దస్తగిరి, రమేష్, శేఖర్ పాల్గొన్నారు.

భూమిని కాపాడండి

తుగ్గలి, జూన్ 2 (ఆంధ్రజ్యోతి): తమ గ్రామ శివారులో ఉన్న ప్రభుత్వ భూమిని కొందరు కాజేశారని ప్రభుత్వం తిరిగి స్వాధీనం చేసుకోవాలని ముక్కెల గ్రామం టీడీపీ నాయకులు, పంచాయతీ సలహాదారుడు రామచంద్ర, పెద్దతిమయ్య, తిరుపాల్ కోరారు. సోమవారం తహసీల్దార్ రమాదేవికి ఫిర్యాదు చేశారు. గ్రామంలోని సర్వే నెం.244 లోని 3.82 ఎకరాలను కొందరు ఆక్రమించారని రెవెన్యూ పంచాయతీ సిబ్బంది పట్టించుకోవడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు పెద్దమునెప్ప, తిమ్మయ్య, వెంకటేశ్వర్లు, కేశన్న, తదితరులు ఉన్నారు.

హామీలను నెరవేర్చాలి

మద్దికెర, జూన్ 2 (ఆంధ్రజ్యోతి): టీడీపీ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని జడ్పీటీసీ సభ్యుడు డి.మురళీధర్ రెడ్డి, మండల వైసీపీ అధ్యక్షుడు మల్లికార్జున యాదవ్ డిమాండ్ చేశారు. సోమవారం డీపీఏపీ కమ్యూనిటీ హాల్‌లో ఈ నెల 4న పత్తికొండలో తలపెట్టిన వెన్నుపోటు దినం పోస్టర్లు విడుదల చేశారు. సీఎం చంద్రబాబు ప్రజలను మోసం చేయడమే కాకుండా వైసీపీ నాయకులు, కార్యకర్తలపై రెడ్‌బుక్ అమలు చేస్తున్నారన్నారు. మండల వైసీపీ ఉపాధ్యక్షుడు కృష్ణా యాదవ్, మాజీ సర్పంచ్ శాంతన్న, వెంకటేశ్వరరెడ్డి, పంచాయతీ సలహాదారులు ఆంజనేయులు, ఉపసర్పంచ్ కవిరెడ్డి కృష్ణ యాదవ్, తదితరులు ఉన్నారు.


ముగ్గులను పరిశీలిస్తున్న ఎంపీడీవో

మహిళలు రాణించాలి

హాలహర్వి, జూన్2(ఆంధ్రజ్యోతి): మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఎంపీడీవో వరలక్ష్మి సూచించారు. సోమవారం వెలుగు కార్యాలయంలో యోగాలో భాగంగా ముగ్గుల పోటీలు నిర్వహిం చారు. మహిళలతోనే కుటుంబ ఆర్థికాభివృద్ధి సాధ్యమన్నారు. కుటుంబ పోషణ, పిల్లల చదువు, రుణాలు చెల్లించాలని కోరారు. వెలుగు ఏపీఎం శివయ్య, సీసీలు ఆంజనేయులు, రత్నం, నరసింహులు పాల్గొన్నారు.

జేఈఈ లో ప్రతిభ


విద్యార్థిని అభినందిస్తున్న అధ్యాపకులు

ఆదోని అగ్రికల్చర్, జూన్ 2 (ఆంధ్రజ్యోతి): జేఈఈ అడ్వాన్స్‌డే-2025లో తమ విద్యార్థి డి.రాఘవేంద్ర ప్రతిభ 4034వ ర్యాంక్ సాధించినట్లు నారాయణ జూనియర్ కోర్‌డీన్ లింగేశ్వర్ రెడ్డి, డీన్ వెంకటేశ్వర్లు తెలిపారు. తమ విద్యార్థులు ఐఐటీ, ఏపీ ఎంసెట్ లోను ఉత్తమ ర్యాంకులు కైవసం చేసుకున్నారన్నారు. సిబ్బంది ఆంజనేయ రెడ్డి, విశ్వనాథ్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, ప్రిన్సిపాల్ సుబ్బరాయుడు పాల్గొన్నారు.

సమస్యలను సత్వరమే పరిష్కరించండి

- సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్


అర్జీ స్వీకరిస్తున్న సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్

ఆదోని, జూన్ 2 (ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యలను అధికారులు సత్వరమే పరిష్కరించాలని ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ ఆదేశించారు. సోమవారం కార్యాలయంలో పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టం- పీజీఆర్ఎస్‌లో మండలాల ప్రజల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించారు. పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సెల్ సిస్టం- పీజీఆర్ఎస్ కార్యక్రమంలో వచ్చిన అర్జీలను ఏఒక్క అధికారి నిర్లక్ష్యం చేయకూడదని, అర్జీదారులను సంతృప్తిపరచాలన్నారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులకు తెలియజేస్తూ గడువులోపు పరిష్కరించాలన్నారు.

మండలాల నుంచి వచ్చిన సమస్యలు కొన్ని

1 సర్వే నెం. 314/ఏ3 లో 0.94 ఎకరాలు కొను గోలు చేశానని, ఆన్‌లైన్ లో వేరే వారి పేరు ఉందని, తన పేరు నమో దు చేయాలని ఆదోని మండలం పర్వ తాపురం గ్రామానికి చెందిన అయ్యన్న అర్జీ ఇచ్చారు.

2 తమ గ్రామంలో వీధిలైట్లు లేవని, పారిశుధ్యం లోపించిందని పరిష్కరించాలని ఆదోని మండలం కపటి గ్రామానికి చెందిన శంకర్ అర్జీ సమర్పించుకున్నారు.

3 తన కూతురు మహేశ్వరి పుట్టుకతోనే మూగ, చెవిటి మతిస్థిమితం లేదని, దివ్యాంగుల పింఛన్ మంజూరు చేయాలని ఆదోని పట్టణం అంబేడ్కర్ నగర్‌కు చెందిన నారాయణ అర్జీ సమర్పించుకున్నారు.

4 పట్టణంలో వెంకటేశ్వర ఆలయం నుంచి బసవేశ్వర సర్కిల్ వరకు వీధిలైట్లు ఏర్పాటు చేయాలని కాలనీవాసులు దీపక్, ప్రకాష్, అర్జీ సమర్పించుకున్నారు.

ఈ కార్యక్రమంలో కార్యాలయం ఏవో వసుంధర, డిప్యూటీ ఇన్స్పెక్టర్ సర్వేయర్స్ వేణు సూర్య, శ్రీనివాసరాజు, డీఎల్‌డీవో రమణ రెడ్డి, డీఎల్‌పీవో నూర్జహాన్, ఇరిగేషన్ డిప్యూటీ ఇంజనీర్ షఫీ ఉల్లా, ఆర్డబ్ల్యూఎస్ ఈఈ పద్మజ, ఆర్‌టీసీ డీఎం మహ్మద్ రఫీ, డిప్యూటీ డీఎంహెచ్‌వో సత్యవతి, ఆర్అండ్‌బి డిప్యూటీ ఇంజనీర్ వెంకటేశ్వర్లు, ఉప తహసీల్దార్ వలిబాషా పాల్గొన్నారు.

రైతు కుటుంబాలకే ఉద్యోగాలు ఇవ్వాలి


జేసీకి వినతి పత్రం ఇస్తున్న నాయకులు

తుగ్గలి, జూన్ 2 (ఆంధ్రజ్యోతి): జియో మైసూరు కంపెనీకి స్థలాలిచ్చిన రైతుల కుటుంబాలకే ఉద్యోగాలు ఇవ్వాలని బీజేపీ కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు హేమసుందర్ రెడ్డి కోరారు. సోమవారం కర్నూలు కలెక్టరేట్‌లో జేసీ డా.బి.నవ్యకు వినతి పత్రం అందజేశారు. భూములు కోల్పోయిన రైతు కుటుంబాలకు ఉద్యోగాలు ఇవ్వకుండా స్థానికేతరులకు ఉద్యోగాలు ఇస్తున్నారన్నారు. పరిసరాల్లో భూగర్భజలాలు కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాల న్నారు. హార్టికల్చర్ బోర్డు డైరెక్టర్ సోమశేఖర్ రెడ్డి, ఆసుపత్రి డైరెక్టర్ సాయిప్రదీప్ ఉన్నారు.

సబ్సిడీ వేరుశనగ విత్తనాలు సిద్ధం


విత్తనాలను పరిశీలిస్తున్న ఏఈవో

ఆదోని అగ్రికల్చర్, జూన్ 2 (ఆంధ్రజ్యోతి): రైతులకు పంపిణీ చేసేందుకు సబ్సిడీ వేరుశనగ విత్తనాలు వచ్చినట్లు ఎ వ్యవసాయ అధికారి అశోక్ కుమార్ రెడ్డి తెలిపారు మండలానికి 2,400 క్వింటాళ్లు అవసరం కాగా, మొదటి విడతగా 780 క్వింటాళ్ల మంజూరు చేశారన్నారు. ఇప్పటికే ఆర్బీకేలో పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. ధర రూ.9,300లు కాగా 41 శాతం రాయితీ రూ.3720లు పోను రైతులు క్వింటానికి రూ.5580లు చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఎకరాలోపు ఉన్న రైతుకు 30 కిలోల బస్తా ఆపై వారికి రెండు, మూడు బస్తాలు ఇస్తామన్నారు.

ఇంటి వద్దకే రేషన్


రేషన్ అందిస్తున్న తహసీల్దార్ హుశేన్ సాహెబ్


మద్దికెర, జూన్ 2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పెరవలి గ్రామంలో తహసీల్దార్ హుశేన్ సాహెబ్ దివ్యాంగులు, వృద్ధుల ఇళ్ల వద్దకే వెళ్లి రేషన్ పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ డీలర్లు ఉదయం, సాయంత్రం 15 రోజుల పాటు రేషన్ తెలిపారు. సరకుల పంపిణీలో అవినీతిని సహించేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో డీటీ శ్రీదేవి, ఆర్ఐ రామదాసు టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

టీబీ పట్ల అప్రమత్తంగా ఉండాలి

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

- ఆలూరు టీబీ సూపర్‌వైజర్ డి.గోపాల్

ఆలూరు, జూన్ 2 (ఆంధ్రజ్యోతి): టీబీ(క్షయ) పట్ల అప్రమత్తంగా ఉండాలని క్షయ నిర్మూలన సూపర్‌వైజర్ డి.గోపాల్ తెలిపారు.



ప్రశ్న: సబ్ డివిజన్‌లో ఎంత మంది బాధితులు ఉన్నారు?

జవాబు: ఆలూరు, చిప్పగిరి, హాలహర్వి, హొళగుంద మండలాల్లో 400 మంది.

ప్రశ్న: టీబీ సోకితే ఏ లక్షణాలు కనిపిస్తాయి?

జవాబు: విపరీతమైన దగ్గు, బరువు తగ్గడం, రాత్రిళ్లు జ్వరం, గొంతు కింద, చంకల్లో గడ్డలు. ఈ లక్షణాలు కనిపిస్తే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిలో గల్ల పరీక్ష చేయించుకోవాలి. ఇ.

ప్రశ్న: టీబీగా నిర్ధారణ అయితే ఎలాంటి చికిత్స ఇస్తారు?

జవాబు: టీబీ అంటువ్యాధి. దీన్ని నిర్లక్ష్యం చేయకుండా వైద్యుడిని సంప్రదిస్తే వయస్సు, బరువును బట్టి ఆరు నెలలపాటు మందులు వాడాలి. మందులను ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తుంది. అలాగే పోషకాహారం కోసం రోగికి నెలకు రూ.వెయ్యి అందిస్తుంది.

ప్రశ్న: టీబీ నియంత్రణ చర్యలు ఏవి?

జవాబు: గ్రామాల్లో జూన్ 1 నుంచి వంద రోజుల ప్రణాళికలో భాగంగా ప్రత్యేక కాంపెయిన్ నిర్వహిస్తాం. 104 అంబులెన్స్ ద్వారా గ్రామాలకు వెళ్లి అక్కడే పరీక్షలు నిర్వహిస్తాం. టీబీ లక్షణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు వివరిస్తాం. పాఠశాలలు, వసతి గృహాల్లో కూడా విద్యార్థులకు అవగాహన కల్పిస్తాం.

ప్రశ్న: టీబీ బాధితులు కొందరు చికిత్స కోసం ముందుకు రావడం లేదు?

జవాబు: క్షయ సోకితే భయపడాల్సిన అవసరం లేదు. ఒకవేళ చికిత్స కోసం వచ్చేందుకు ఇబ్బందిగా ఉంటే స్వయంగా సిబ్బంది ఇంటి దగ్గరకు వచ్చి చికిత్స ఇస్తారు.

ఎమ్మిగనూరు ట్రాఫిక్ తీరు మారేనా..?

●ఇబ్బంది పడుతున్న పట్టణ వాసులు ● 18నెలలుగా ఖాళీగా ట్రాఫిక్ ఎస్ఐ పోస్టు ● చోద్యం చూస్తున్న అధికారులు



శ్రీనివాస సర్కిల్‌లో రోడ్డుపైనే నిలిచి ఉన్న ఆటోలు



సోమప్ప సర్కిల్‌లో ట్రాఫిక్ జామ్

ఎమ్మిగనూరు టౌన్, జూన్ 2 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలో ట్రాఫిక్ సమస్య రోజు రోజుకూ జటిలమవడంతో పట్టణ వాసులు ఇబ్బందులు పడుతున్నారు. పట్టణంలోని ప్రధాన కూడలిలో వాహనాల రాకపోకలు అధికమవుతుండడంతో ట్రాఫిక్ ఎక్కడికక్కడే నిలిచిపోతోంది. ప్రధానంగా పట్టణంలోని గాంధిసర్కిల్, గోనెగండ్ల సర్కిల్ నుంచి షరాఫ్ బజార్ ఈ ప్రాంతాలలో రోడ్డు చిన్నగా ఉండడంతో ఎదురెదురుగా వచ్చే వాహనాల వల్ల నిత్యం ట్రాఫిక్ కి అంతరాయం కలుగతోంది. పెద్ద మసీదు రోడ్డు నుంచి గాంధీసర్కిల్ వరకు దుకాణాలు ఎక్కువగా ఉండడంతో కొనుగోలు కోసం వచ్చే ప్రజలతో ట్రాఫిక్ సమస్య పెరిగిపోతోంది, పైగా సింగిల్ రోడ్డు కావడంతో ఈ సమస్య మరింత ఎక్కువగా ఉంది. దుకాణాల ముందు వాహనాలు నిలబెట్టడం వలన రాకపోకలు స్థంబించి పోతున్నాయి. సోమప్ప సర్కిల్, సంతమార్కెట్ నుంచి ట్యాంక్ బండ్ రోడ్డు వరకు ఇదే పరిస్థితి. వాహనదారులు ఇష్టారీతిన రాకపోకలు సాగిస్తున్నారు. ఆటోలు ఎక్కడపడితే అక్కడ నిలబెట్టుకోవడం వల్ల వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. దీనికి తోడు పట్టణంలో ప్రధాన రహదారుల గుండా ఆర్టీసీ బస్సులు రాకపోకలు కొనసాగిస్తుండడంతో ట్రాఫిక్ సమస్యలు వస్తున్నాయి. శివ సర్కిల్, సోమప్ప సర్కిల్, వైఎస్ సర్కిల్, గోనెగండ్ల సర్కిల్, సంత మార్కెట్, షరాఫ్ బజార్, కలుగొట్ల రోడ్డు, కమిటి సర్కిల్, ఈ సర్కిల్లు నిత్యం రద్దీగా ఉంటాయి. ఉదయం, సాయంత్రం వేళలో ట్రాఫిక్ పోలీసులు ఉండి పర్యవేక్షణ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కేవలం ఒకటి, రెండు సర్కిల్‌లో పర్యవేక్షణ చేస్తున్నారు దీంతో ఆయా సర్కిల్‌లలో ట్రాఫిక్ సమస్య నిత్యం ఏర్పడుతూనే ఉంది. అన్నమయ్య సర్కిల్ నుంచి కమిటి రోడ్డు వరకు హైవే రోడ్డు కావడంతో ట్రాఫిక్ నియంత్రణ లేకుండా పోతోంది ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ప్రజలకు, విద్యార్థులకు, ఆటోడ్రైవర్‌లకు ట్రాఫిక్‌పై అవగాహన సదస్సులు నిర్వహించడం ఎంతో అవసరం.

18నెలలుగా ఖాళీగా ట్రాఫిక్ ఎస్సై పోస్టు

పట్టణ పోలీస్ స్టేషన్‌కు అనుసంధానంగా ట్రాఫిక్ విభాగాన్ని కూడా ఉన్నత పోలీసు అధికారులు ఏర్పాటు చేశారు. ఈ పోస్టు ఖాళీ అయి 18 నెలలు అవుతోంది. ఇంత వరకు ఇక్కడ ఎవరు నియామకానికి నోచుకోలేదు. అలాగే ట్రాఫిక్ విభాగంలో మొత్తం ఎనిమిది మంది పోలీసులు ఉండాల్సి ఉంది. కానీ నలుగురు పోలీసులు మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు.. ఇద్దరు హెడ్ కానిస్టేబుల్స్ ఉండాల్సిన చోట ఒక్కరు ఉండడం గమనార్హం. సరైన సిబ్బంది లేకపోవడంతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి. ఎస్సై పోస్టు వెంటనే భర్తీ చేయడంతో పాటు ట్రాఫిక్ సమస్య లేకుండా చూడాలని పట్టణ వాసులు కోరుతున్నారు.

రద్దీని నియంత్రించడానికి..

ట్రాఫిక్ రద్దీని నియంత్రించడానికి ఎప్పటికప్పుడు చర్యలు చేపడుతున్నాం. ఎవరైతే నిబంధనలు పాటించడం లేదో వారికి జరిమానాలు విధిస్తూ అవగాహన కల్పిస్తున్నాము. ట్రాఫిక్ సిబ్బంది తక్కువగా ఉన్న మాట నిజమే, సిబ్బంది కొరత ప్రతి స్టేషన్‌లోను ఉంది. ప్రస్తుతం రిక్రూట్‌మెంట్ జరుగుతుంది. దాని తర్వాత సమస్య పరిష్కారం అవుతుంది. ట్రాఫిక్ ఎస్సై కావాలని పై అధికారులకు కూడా తెలిపాము వారు కూడా సానుకూలంగా స్పందించారు. ప్రస్తుతం పట్టణ ఎస్సై ట్రాఫిక్ ఇంచార్జ్‌గా వీధులు చూస్తున్నారు. సమస్య త్వరగా పరిష్కరిస్తాం.

- సీఐ శ్రీనివాసులు

ఘనంగా తిక్కారెడ్డి జన్మదిన వేడుకలు



కేక్ కట్ చేస్తున్న టీడీపీ జిల్లా అధ్యక్షుడు పాలకుర్తి తిక్కారెడ్డి

మంత్రాలయం, జూన్ 2 (ఆంధ్రజ్యోతి): టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ తిక్కారెడ్డి జన్మదిన వేడుకలను కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు. టీడీపీ కోసం కష్టపడి పని చేసే ప్రతి కార్యకర్తకు జిల్లా అధ్యక్షుడి అండ ఉంటుదని టీడీపీ మండల కన్వీనర్ పన్నగ వెంకటేశ్ స్వామి, కృష్ణమోహన్ రెడ్డి, విజయరామిరెడ్డి అన్నారు. సోమవారం తిక్కారెడ్డి జన్మదిన వేడుకల్లో భాగంగా ఎమ్మిగనూరు వెళ్లి తిక్కారెడ్డితో కేక్ కట్ చేయించి సంబరాలు చేసుకున్నారు. అనంతరం మంత్రాలయం రాఘవేంద్ర సర్కిల్‌లో కేక్ కట్ చేసి బాణాసంచా పేల్చి తిక్కారెడ్డి నాయకత్వం వర్ధిల్లాల్లంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా అధ్యక్షుడిగా తిక్కారెడ్డి ఉంటూ అన్ని నియోజక వర్గాలతో పాటు మంత్రాలయం నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి సారించి కార్యకర్తలకు అన్ని విదాలా సహాయ సహకారాలు అందిస్తూ అండగా ఉంటున్నారన్నారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా అధికారప్రతినిధి యేబు, నవకోటి నారాయణ సున్నం రఘు, రామకృష్ణ, అండే హనుమంతు, సుంకన్న, రవి, హనుమంతు, తిక్కస్వామి గౌడు, ఉమాకాంత్ రెడ్డి, నాగరాజు, లక్ష్మన్న పాల్గొన్నారు.

ఎమ్మిగనూరు

పట్టణంలోని గాంధీనగర్‌లో టీడీపీ జిల్లా అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. తిక్కారెడ్డి స్వగృహం దగ్గర అభిమానులు, పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన కేక్‌ను ఆయన కట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మిగనూరు, మంత్రాలయం, కోసిగి, పెద్దకడుబూరు, కౌతాళం మండలాల నుంచి వచ్చిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి తిక్కారెడ్డిని గజమాలలతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో తెలుగుయువత జిల్లా కార్యదర్శి దివాకర్ రెడ్డి, మంత్రాలయం నాయకులు పన్నాగ వెంకటేష్, కోసిగి నాయకులు భరద్వాజశెట్టి, నరసింహులు, సల్మాన్‌రాజు,ఆయా మండలాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

పంట సాగుకు తొందర వద్దు : ఏడీఏ



మాట్లాడుతున్న ఏడీఏ మహమ్మద్ ఖాద్రీ

గోనెగండ్ల, జూన్ 2(ఆంధ్రజ్యోతి): ప్రస్తుతం కురిసిన వర్షాలను నమ్ముకొని రైతులు తొందరపడి సాగు చేసుకొవద్దని ఎమ్మిగనూరు వ్యవసాయశాఖ ఏడీఏ మహమ్మద్ ఖాద్రీ అన్నారు. ఆయన సోమవారం మాట్లాడుతూ రుతుపవనాలు పూర్తిగా ప్రవేశించిన తరువాత నల్లరేగడి నేలలో అయితే 65 నుంచి 75 మిల్లీమీటర్ల వర్షపాతం, అదే ఎర్రనేలలో అయితే 40 నుంచి 55 మిలీమీటర్ల వర్షం కురిసిన తరువాత పంట భూమి 15 నుంచి 20 సెంటీమీటర్ల లోతు వరుకు తడిచాకే వర్షాధార పంటలను సాగు చేసుకోవాలన్నారు. పత్తి, కంది, ఆముదాలు, మొక్కజొన్న, పెసలు, తదితర పంటలు సాగు చేసుకోవచ్చాన్నారు. ఇప్పుడు కురుస్తున్న వర్షాలకు విత్తనాలు విత్తుకొవద్దన్నారు. సరైన వర్షం కురిసి భూమి చల్లబడిన తరువాత విత్తుకోవాలని రైతులకు సూచించారు. లేక పోతే రైతులు నష్టపోవాల్సి వస్తుందని తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు తప్పని సరిగా పాటించాలని కోరారు. అలాగే దళారులను నమ్మి లూజు విత్తనాలు కొనవద్దన్నారు. ప్రభుత్వం జారీ చేసిన లైసెన్స్ దుఖానాలలోనే విత్తనాలను కొనుగోలు చేయాలన్నారు.

మున్సిపల్ కౌన్సిలర్ దయాసాగర్ రాజీనామా



వీజీఏ దయాసాగర్

ఎమ్మిగనూరు, జూన్ 2(ఆంధ్రజ్యోతి): ఎమ్మిగనూరు పట్టణా నికి చెందిన 21 వార్డు టీడీపీ మున్సిపల్ కౌన్సిలర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వీజీఏ దయాసాగర్ పార్టీ పాథమిక సభ్యత్వానికి, ఫ్లోర్ లీడర్ పదవికి రాజీనామా చేశారు. ఈ మేరకు సోమవారం ఆయన తన రాజీనామా పత్రాన్ని పార్టీ ముఖ్యనాయకులకు పంపినట్లు తెలిపారు. 11 ఏళ్లుగా పార్టీలో పనిచేశానని, వ్యక్తిగత కారణాలతోనే తాను టీడీపీ సభ్యత్వానికి, పార్టీ పదవికి, ఫ్లోర్ లీడర్ పదవికి రాజీనామ చేస్తున్నట్లు తెలిపారు. తనకు ఇప్పటివరకు అనేక రకాలుగా అవకాశం కల్పించిన పార్టీకి కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. కాగా టీడీపీ తరుపున రెండు సార్లు కౌన్సిలర్‌గా ఎన్నికైన దయాసాగర్ అకస్మాత్తుగా పార్టీకి రాజీనామా చేయటం పట్టణంలో చర్చనీయాంశంగా మారింది. ఎన్నికల అనంతరం కౌన్సిలర్ దయాసాగర్‌కు పార్టీలో ప్రాధాన్యత లేకపోవటంతోనే రాజీనామ చేసినట్లు ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇదే బాటలో మరికొందరు ఉన్నట్లు సమాచారం. కౌన్సిలర్ దయాసాగర్ జనసేన, వైసీపీతో పాటు ఇతర పార్టీల్లో చేరుతారా.. లేక రాజకీయాలనుంచి నిష్కమిస్తారో.. అని కార్యకర్తలు చర్చించుకుంటున్నారు.

సబ్ రిజిస్ట్రార్‌ను నిలదీసిన బాధితులు



సబ్ రిజిస్ట్రార్‌తో మాట్లాడుతున్న టీడీపీ నాయకులు, బాధితులు

ఎమ్మిగనూరు,జూన్2(ఆంధ్రజ్యోతి): రికార్డుల్లో ఒక సర్వేనంబర్ ఉంటే మరో సర్వేనంబర్ వేసి తమ స్థలాన్ని ఇతరులకు రిజిస్ట్రేషన్‌ఎలా చేశారని కే తిమ్మాపురం గ్రామానికి చెందిన మంగలి శ్రీనివాసులు, మంగలి చిన్న ఉరుకుందు, టీడీపీ నాయకులు కేటీ వెంకటేష్, రాఘవేంద్ర, సోమేశ్వర రెడ్డి, రఘు, గ్రామ ఉపసర్పంచ్ చాకలి ఉరుకుందులు సోమవారం సబ్‌రిజిస్ట్రార్ శ్రీనివాసులును నిలదీశారు. బాధితులు, టీడీపీ నాయకులు మాట్లాడుతూ కే తిమ్మాపురం గ్రామంలో తమకు చెందిన స్థలం డాక్యూమెంట్ నెం 1595లో 94సీ1 పేరుమీద నమోదైందని, ఈ స్థలాన్ని జనవరిలో గ్రామానికి చెందిన మరొకరికి డాక్యుమెంట్ నంబర్ కనబరుస్తు 74సీ1 సర్వేనంబర్ వేసి రిజిస్ట్రేషన్ ఎలా చేశారని సబ్ రిజిస్ట్రార్‌ను ప్రశ్నించారు. ఈ రిజిస్ట్రేషన్‌ను రద్దుచేయాలని కార్యాలయం చుట్టు మూడు నెలలుగా తిరుగుతున్నా స్పందించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఇందుకు సబ్‌రిజిస్ట్రార్ శ్రీనివాసులు స్పందిస్తు ఆ స్థలం రిజిస్ట్రేన్ జరిగిన రోజున తాను సెలవులో ఉన్నానని, గతంలోనే వారికి సవరణ చేసుకోవాలని చెప్పటం జరిగిందన్నారు. ఈనెల 8వ తేదిన పిలిపించి సవరణచేసుకోవాలని చెబుతామన్నారు. లేనిపక్షంలో ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

దేశ సమైక్యత కోసం పోరాటం



తహసీల్దార్ రవికి వినతి పత్రం ఇస్తున్న వామపక్ష నాయకులు

మంత్రాలయం, జూన్ 2 (ఆంధ్రజ్యోతి): ఉగ్రవాదం నశించి దేశ సమైక్యత కోసం పోరాడటానికి వామపక్ష పార్టీల నాయకులు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారనీ సీపీఐ తాలుకా కార్యదర్శి భాస్కర్ యాదవ్, సీపీఎం మండల కార్యదర్శి జయరాజు, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు థామస్, ఏఐవైఎఫ్ నాయకులు రాజు అన్నారు. సోమవారం మంత్రాలయంలో వామపక్షాల సంయుక్త ఆధ్వర్యంలో శాంతియుత ర్యాలీ చేపట్టారు. రాఘవేంద్ర సర్కిల్ నుంచి అంబేడ్కర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించి సర్కిల్‌లో గంటసేపు ఉగ్రవాదానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం తహసీల్దార్ ఎస్.రవికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోదీ ప్రభుత్వంలో మతోన్మాదులు ఎక్కువయ్యారని దాడులు, దౌర్జన్యాలు జరుగుతున్నా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో వామపక్ష నాయకులు లక్ష్మణ్ నాయక్, గాబ్రియేలు, శ్రీనివాసులు, అనిల్, ప్రాణేష్, ఆంద్రయ్య, వీరేష్, సద్దాం పాల్గొన్నారు.

శ్రీమఠంలో చెక్క రథోత్సవం



చెక్క రథంపై విహరిస్తున్న ప్రహ్లాదరాయలు

మంత్రాలయం, జూన్ 2 ఆంధ్రజ్యోతి: మంత్రాలయంలో ఉత్సవమూర్తి ప్రహ్లాదరాయలు చెక్క రథంపై భక్తులకు దర్శనం ఇచ్చారు. సోమవారం జ్యేష్ఠమాసం శుద్ధ సప్తమి శుభదినాన్ని పురస్కరించుకుని శ్రీ మఠం పీఠాధిపతి సుబుధేంద్ర తీర్థుల ఆధ్వర్యంలో పండితులు,అర్చకులు రాఘవేంద్రస్వామి మూల బృందావనానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చెక్క రథాన్ని వివిధ పుష్పాలతో చూడ ముచ్చటగా అలంకరించి, వేద పండితుల మంత్రోచ్చరణాలు, మంగళ వాయిద్యాల మధ్య వజ్రాలు పొదిగిన ప్రహ్లాదరాయలను అధిష్టించి ఆలయ ప్రాంగణం చుట్టూ ఊరేగించారు

ఘనంగా రామలింగేశ్వరస్వామికి రుద్రాభిషేకం

మంత్రాలయం పుణ్యక్షేత్రంలో వెలసిన రామలింగేశ్వరస్వామికి రుద్రాభిషేకం నిర్వహించారు. సోమవారం తెల్లవారుజాము నుంచి ఆలయ అర్చకులు వీరేష్ స్వామి, సుప్రభాతం, క్షీరాభిషేకం, విశేష పంచామృతాభిషేకం, చందనం, విభూతి, బిల్వపత్రాలతో అభిషేకం చేశారు. 108 బిల్వ పత్రాలతో శివ అష్టోత్తర శతనామావలి నిర్వహించారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పుష్పాలు, అభరణాలతో సుందరంగా అలంకరించారు. ఇది భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది. ఆలయ అర్చకులు వీరస్వామి మహామంగళహారతులు ఇచ్చి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

టీడీపీ పాలనలోనే బీసీలకు సముచిత న్యాయం



మాట్లాడుతున్న మార్కెట్ యార్డు చైర్మన్ మల్లయ్య

గోనెగండ్ల, జూన్ 2(ఆంధ్రజ్యోతి): టీడీపీ పాలనలోనే బీసీలకు సముచిత న్యాయం జరుగుతుందని, టీడీపీ బీసీల ఉన్నతి కోసం పాటు పడే పార్టీ అని ఎమ్మిగనూరు మార్కెట్ యార్డు చైర్మన్‌గా ఎంపికైన పెద్దమరివీడు కురువ మల్లయ్య, టీడీపీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ గాజులదిన్నె హనుమంతు, బేతాళ బడేసా, రామాంజినేయులు, మండల తెలుగుయువత అధ్యక్షుడు రంగస్వామి నాయుడు అన్నారు. సోమవారం గోనెగండ్లలోని టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఎమ్మిగనూరు మార్కెట్ యార్డు చైర్మన్‌గా ఎంపికైన కురువ మల్లయ్య ఎమ్మిగనూరులో మార్కెట్ యార్డులో ఈనెల 9వ తేదిన ఉదయం 9 గంటలకు చైర్మన్ గా ప్రమాణా స్వీకారం చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నూరహమ్మద్, మాజీ సర్పంచ్ రంగముని, పెద్దమరివీడు నాగరాజు, రాజశేఖర్‌ఆచారి, డీలర్ ఫకృద్దీన్, ఎస్వీ బాబునాయుడు, వినోద్ గౌడ్ టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

'స్థానిక' ఎన్నికల్లో సత్తా చాటుతాం : జనసేన

మంత్రాలయం, జూన్ 2 (ఆంధ్రజ్యోతి):రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన పార్టీ, కూటమి ప్రభుత్వంలో భాగస్వామిగా వచ్చిన సీట్లలో జనసేన పార్టీ అఖండ విజయం సాధిస్తామని జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి బి.లక్ష్మన్న అన్నారు. సోమవారం కౌతాళం మండలంలోని రౌడూరు గ్రామానికి చెందిన హుశేనీ, మహ్మద్‌తో పాటు జనసేన కార్యకర్తలు కౌతాళం మండలంలోని స్థానిక సంస్థలపై చర్చించారు. జనసేన పార్టీ కార్యకర్తలు, ప్రజల్లో ఉంటూ ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. స్థానిక సంస్థల్లో జనసేన పార్టీకి నిర్దేశించిన స్థానాల్లో గెలిచి మంత్రాలయం నియోజకవర్గంలో జనసేన పార్టీ సత్తా ఏంటో చూపెట్టాలని అన్నారు. ఇప్పటి నుంచే జనసేన పార్టీ బలోపేతంపై దృష్టిసారించామన్నారు. అనంతరం లక్ష్మన్నకు శాలువ, పూలమాలతో ఘనంగా సత్కరించారు.

టీబీ ముక్త భారత్ అభియాన్ కార్యక్రమం

నందవరం, జూన్ 2(ఆంధ్రజ్యోతి): నందవరంలో డాక్టర్ శ్రీలేఖ ఆధ్వర్యంలో సోమవారం ముక్త కంఠ అభియాన్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా టీబీ రోగులకు అవగాహన కల్పించారు. టీబీ లక్షణాలు కనిపిస్తున్న వారికి గళ్ల పరీక్షలు నిర్వహించారు. అలాగే ఎక్స్‌రేలు చేశారు. చికిత్స నిమిత్తం కొంత మందిని ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి రెఫర్ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ రేవతి, సూపర్‌వైజర్ మల్లికార్జున, సుశీలాభాయి, శ్రీనివాసులు, మంజుల, మాధవి, పాల్గొన్నారు.

కౌలు రైతులకు గుర్తింపు కార్డులు అందించాలి

ఎమ్మిగనూరు టౌన్, జూన్ 2 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వం ప్రతి కౌలు రైతుకు గుర్తింపు కార్డు అందించాలని ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం సత్యన్న రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలలో కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని ఎటువంటి షరతులు ,పూచి లేకుండా బ్యాంకుల ద్వారా హెక్టారుకు రూ. 2 లక్షలు రుణాలు ఇవ్వాలని అన్నారు. కౌలు రైతులకు ఎటువంటి షరతులు లేకుండా నేరుగా తమ ఖాతాల్లో నగదు జమ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాని డిమాండ్ చేశారు.ఎమ్మార్వో శేషాఫణికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో నరసింహులు, కృష్ణ, బాలరాజు, బాబు పాల్గొన్నారు.

ఇంటి స్థలాలు మంజూరు చేయాలి



అర్జీలను తహసీల్దార్‌కు అందజేస్తున్న నాయకులు

ఎమ్మిగనూరు రూరల్, జూన్ 2(ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పేదలకు ఇంటి స్థలాలు మంజూరు చేయాలని సీపీఐ పట్టణ కార్యదర్శి రంగన్న డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. తహసీల్దార్‌కు 300 అర్జీలను అందజేశారు. దాదావలి, మల్లికార్జుగౌడ్, తిమ్మగురుడు, విజయేంద్ర, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

టీబీ వ్యాధితో అప్రమత్తంగా ఉండాలి



హెచ్.కైరవాడిలో వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

గోనెగండ్ల, జూన్ 2(ఆంధ్రజ్యోతి): టీబీ(క్షయ)వ్యాధి అంటువ్యాధి కావడంతో ప్రజలు అప్రమత్తంగా ఉ ండాలని వైద్యులు రంగారవళి, డివిజన్ టీబీ సూపర్ వైజర్ వేణుగోపాలచారి, ఎంపీడీవో మణిమంజరి అన్నారు. సోమవారం మండల పరిధిలోని హెచ్ కైరవాడి గ్రామ సచివాలయంలో 60 ఏళ్ల పైబడి బీపీ, షుగర్, ఆయాసం, దగ్గు లక్షణాలు ఉన్న వారికి గళ్ల పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ హెచ్ కైరవాడి గ్రామంలో 22 మందిని అనుమానిత క్షయ వ్యాధి రోగులుగా గుర్తించామని తెలిపారు. ప్రభుత్వం టీబీ ముక్తభారత్ అబియాన్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని సోమవారం నుంచి ప్రతి గ్రామ సచివాలయంలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం 100 రోజుల పాటు ప్రతి గ్రామంలోని సచివాలయంలో జరుగుతుందన్నారు. ఆ సచివాలయ పరిధిలోని చేసి వ్యాధి నిర్ధారణ అయితే ఆరోగికి ఆరు నెలలు ఉచితంగా మందులు అందజేస్తారన్నారు. అలాగే పోషకాహారం కోసం ప్రభుత్వం నెలకు రూ. 1000 చెల్లిస్తుందన్నారు. టీబీ(క్షయ) వ్యాధి అంటువ్యాధి కావడంతో రోగుల జాగ్రత్తగా ఉండాలన్నారు. మంగళవారం కున్నూరు, బుధవారం ఐరన్‌బండ, శుక్రవారం పుట్టపాశం గ్రామాలతో పాటు పలు గ్రామాలలో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. కావున ఆనారోగ్యంతో ఉన్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పేదలకు స్థలాలిచ్చి ఇళ్లు నిర్మించాలి: సీపీఐ



నందవరంలో ధర్నా చేస్తున్న నాయకులు

నందవరం, జూన్ 2(ఆంధ్రజ్యోతి): మండలంలో నిరుపేదలకు ప్రభుత్వం స్థలాలు కేటాయించి ఇళ్లు నిర్మించి ఇవ్వాలని సీపీఐ జిల్లాకార్యవర్గ సభ్యులు పంపన్నగౌడు, ముగతి సోమేశ్వరరెడ్డి, గిడ్డయ్య డిమాండ్ చేశారు. సోమవారం నందవరం తహసీల్ధారు కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా డిమాండ్లతో కూడిన వినతి పత్రంను తహసీల్ధారు శ్రీనివాసులకు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచి ఏడాదిన్న కావస్తున్న సూపర్ సిక్స్ పథకాలు ప్రజలకు చేరడం లేదన్నారు. కార్యక్రమంలో నాగరాజు, రామలింగడు, మల్లేష్, దేవరాజ్, ఈరన్న పాల్గొన్నారు.

'ప్రజలకు టీడీపీ వెన్నుపోటు'

గోనెగండ్ల, జూన్ 2(ఆంధ్రజ్యోతి): ఎన్నికలలో ప్రజలకు హామీలు ఇచ్చి ఎడాది పూర్తి కావస్తున్నా హామీలను అమలు చేయకుండా ప్రజలకు వెన్నుపోటు పొడిచిన టీడీపీనీ ఇక ప్రజలు నమ్మరని మాజీ ఎంపీపీ మండల వైసీపీ కన్వీనర్ కేవీ కృష్టారెడ్డి, మాజీ మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ మన్సూర్, తాలుకా బీసీ సెల్ కన్వీనర్ మురళినాయుడు, భాస్కర్‌రెడ్డి, దోరబాబు అన్నారు. సోమవారం గోనెగండ్లలో వైసీపీ నాయకులు ఈ నెల 4న తలపెట్టిన వెన్నుపోటు దినోత్సవానికి సంబంధించిన పోస్టర్స్‌ను వైఎస్ఆర్ సర్కిల్ నందు విడుదల చేశారు. వెన్నుపోటు దినోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చికెన్‌రాజా, శివరాముడు, పేట అల్లాబాకాష్, గంజహళ్లి మహేశ్వరరెడ్డి, గంజహళ్లి సర్పంచ్ రాముడు, గంజల్లయ్య, దస్తగిరి, వెంకటేశ్వర్లు కార్యకర్తలు పాల్గొన్నారు.

విజయవంతం చేయండి

నందవరం, జూన్ 2(ఆంధ్రజ్యోతి): వెన్నుపోటు దినోత్సవాన్ని విజయవంతం చేయాలని వైసీపీ మండల పార్టీ కన్వీనర్ శివారెడ్డి గౌడు అన్నారు. సోమవారం మండల కేంద్రమైన నందవరంలో వైసీపీ ఈ నెల 4న తలపెట్టిన వెన్ను పోటు దినోత్సవ కార్యక్రమం పోస్టర్లను విడుదల చేశారు. కార్యక్రమంలో ముగతి సర్పంచ్ విరుపాక్షిరెడ్డి, కనకవీడు లక్ష్మీకాంతరెడ్డి, మీసల సంపత్‌గౌడు, పూలచింత మాజీ సర్పంచ్ సురేష్‌గౌడు, ఎల్లాగౌడు, రమేషప్ప గౌడు, దత్తత్రయగౌడు, తాత, శవాల బుజ్జి, మాల పంపయ్య పాల్గొన్నారు.